జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

కృష్ణ మంగళవారం 30 జూన్ 2026 సంపుటి : 01 సంచిక :166 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,
శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్యోదయం: 5:29 । సూర్యాస్తమయం: 6:32 , చంద్రోదయం: 6:58 । చంద్రాస్తమయం: 5:29 తిథి: బహుళ పాడ్యమి పూర్తిగా ఉంది, నక్షత్రం: పూర్వాషాఢ పూర్తిగా ఉంది, యోగం: బ్రహ్మం మ. 3:38 వరకు, తదుపరి ఇంద్రం, కరణం: బాలవ సా. 5:12 వరకు, తదుపరి కౌలవ
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## రూ.30 వేల కోట్ల బకాయిలు ఇవ్వకపోతే భారీ ఉద్యమం తప్పదు


- ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు కీలక డిమాండ్లు
- ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- పెండింగ్‌లో ఉన్న రూ. 30 వేల కోట్ల బకాయిలు చెల్లించాలి

అమరావతి

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థికపరమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తక్షణమే ఉద్యోగ సంఘాలను అధికారికంగా చర్చలకు ఆహ్వానించాలని స్పష్టం చేశారు. ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్పందించని పక్షంలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించి అమలు చేస్తామని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ జేఏసీ అమరావతి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు రెవెన్యూ - మిగతా3లో

## ఐకానిక్‌గా అసెంబ్లీ, హైకోర్టు
# నిర్మాణాలు

- ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో భాగమైనందుకు గర్వించండి: సీఎం చంద్రబాబు
- అమరావతి నిర్మాణంలో భాగమైనందుకు గర్వపడాలన్న సీఎం
- నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టు సంస్థలకు ఆదేశం
- రూ.50,999 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడి
- ప్రతి రెండు నెలలకు ఒకసారి పనుల పురోగతిపై సమీక్ష జరుపుతామన్న చంద్రబాబు



అమరావతి

దేశం గర్వించే రాజధాని అమరావతి నిర్మాణంలో భాగమైనందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని, ఇది కేవలం కట్టడాల నిర్మాణం కాదని, ఓ చరిత్ర నిర్మాణమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్న కాంట్రాక్టు సంస్థలు, తాము ఒక బ్రాండ్‌ను సంపాదిస్తున్నామన్న భావనతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో ఎల్ అండ్ - మిగతా3లో



## ఎన్నికలు జరిపే దేశాల్లో భారతదేశానికి ఒక మంచి గుర్తింపు

- పారదర్శక ఎన్నికల ప్రక్రియల్లో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహిస్తోందని వ్యాఖ్యానించిన సీఈసీ జ్ఞానేశ్ కమార్
- ప్రజాస్వామ్యానికి వారే మూల స్తంభాలు
- ఈ పనులన్నింటినీ రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు కూడా స్వయంగా చూసి తనిఖీ చేసుకోవచ్చు

## రాజ్యసభ ప్రతిపక్ష నేతగా మరోసారి మల్లికార్జున ఖర్గే



- ఖర్గేను ప్రతిపక్ష నేతగా గుర్తించిన రాజ్యసభ ఛైర్మన్
- ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాజ్యసభకు ఎన్నికైన ఖర్గే
- రాజ్యసభ సభ్యునిగా ప్రమాణం చేసిన మల్లికార్జున ఖర్గే
- ఈనెల 26నుంచి అమల్లోకి రానున్న ఖర్గే నియామకం

## ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసే అవకాశాన్ని ప్రజలకు కల్పించాలి




- ఆర్టీజీఎస్‌లో వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేసే అవకాశాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న సీఎం
- రాష్ట్రంలో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు లేకుండా చూడాలన్న చంద్రబాబు



## అమర్‌నాథ్ యాత్రకు శ్రీకారం..

- పవిత్ర గుహలో ప్రథమ పూజ.. ఈసారి హెలికాప్టర్లు బంద్
- పూజలో పాల్గొన్న జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా
- జులై 3 నుంచి ఆగస్టు 28 వరకు 57 రోజుల పాటు కొనసాగనున్న యాత్ర
- ఈ ఏడాది బేస్ క్యాంపుల నుంచి హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉండవని ప్రకటన
- యాత్ర భద్రత, ఏర్పాట్లపై లెఫ్టినెంట్ గవర్నర్ భక్తులకు భరోసా

## గాజువాక నుంచి భోగాపురం విమానాశ్రయానికి
# ఎలక్ట్రిక్ బస్సులు



- రెండు రూట్లు ఖరారు
- ప్రయాణికులకు 9 చోట్ల వెయిటింగ్ లాంజ్‌లు
- జులై మొదటి వారంలో ట్రయల్ రన్

అమరావతి

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తున్న వేళ అక్కడికి ప్రయాణికులు చేరుకోవడానికి ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. విద్యుత్తు బస్సులు నడపడానికి ప్రణాళిక రూపొందించి ప్రాథమికంగా రెండు రూట్లను ఖరారు చేసింది. విశాఖ నుంచి భోగాపురం వెళ్లడానికి రెండు గంటలు, భోగాపురం నుంచి విశాఖ వచ్చేందుకు గంటన్నర సమయం పట్టనున్నట్లు అధికార యంత్రాంగం - మిగతా3లో



## హర్మూజ్ సంక్షోభంలో భారత్ విజయం

- టోల్ చెల్లించకుండా 12 నౌకలు ఇండియాకు
- హర్మూజ్ మూసివేతతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం
- ఆ సమయంలో కేంద్ర తీసుకున్న చర్యలను వివరించిన హర్దీప్ సింగ్ పురీ
- పలు దేశాల నుంచి ముడి చమురు తెప్పించామని వెల్లడి
- దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తిని కూడా పెంచామన్న మంత్రి
- ఈ చర్యల వల్లే వినియోగదారులపై ప్రభావం పడలేదని వ్యాఖ్య

## త్వరలో రాష్ట్ర విద్యారంగంలోకి
# ఏఐ ట్యూటర్

- కష్టపడి చదవండి.. మీ కలలు నెరవేర్చే బాధ్యత నాది: మంత్రి నారా లోకేశ్
- సమాజంలో మార్పు కోసం కొంతమంది విద్యార్థులైనా రాజకీయాల్లోకి రావాలని పిలుపు
- షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో విద్యార్థుల సమస్యలు విని తక్షణ సాయంపై హామీలు
- ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూలు ఏర్పాటు చేయడమే లక్ష్యమని వెల్లడి



అమరావతి

“మీరు కష్టపడి చదవండి.. విద్యాశాఖ మంత్రిగా మీ కలలను సాకారం చేసేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాను” అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు భరోసా ఇచ్చారు. సమాజంలో మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని సీఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ‘షైనింగ్ స్టార్స్’ కార్యక్రమంలో లోకేశ్ పాల్గొన్నారు. గత ఏడాది టెన్త్, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఆయన ఘనంగా సత్కరించారు. - మిగతా3లో

# ఎన్నికలు జరిపే దేశాల్లో భారతదేశానికి ఒక మంచి గుర్తింపు

ప్రపంచంలో ఎన్నికలు జరిపే దేశాల్లో భారతదేశానికి ఒక మంచి గుర్తింపు ఉందని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ అన్నారు. ఎక్కడా తప్పులు జరగకుండా, ఎంతో పారదర్శకంగా, నిజాయితీ ఎన్నికలు జరపడంలో భారత్ ప్రపంచ దేశాల కంటే చాలా ముందు ఉందని ఆయన అన్నారు. బుద్గామ్‌లో బుత్ స్థాయి అధికారుల(బీఎల్ఓ)తో సమావేశం అయిన తర్వాత ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణ విషయంలో భారత్‌కు చాలా మంచి పేరు ఉందని చెబుతూ, 2026 సంవత్సరానికిగాను ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ అనే అంతర్జాతీయ సంస్థకు ప్రస్తుతం భారతదేశం అధ్యక్షత వహిస్తోందని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చెప్పారు. 'ప్రజాస్వామ్యానికి బూత్ స్థాయి అధికారులే అసలైన స్తంభాలు' అని జ్ఞానేశ్ కుమార్? అన్నారు. కనుక వారితో కలిసి రానున్న ఎన్నికల ఏర్పాట్లు గురించి మాట్లాడినట్లు ఆయన చెప్పారు. మన దేశంలో ఓటర్ల నమోదు, పోలింగ్, ఓట్ల లెక్కింపు మొదలైనవి అన్నీ అందరికీ తెలిసేలా చాలా నిజాయితీగా జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ పనులన్నింటినీ రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు కూడా స్వయంగా చూసి తనిఖీ చేసుకోవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా "ప్రపంచంలోనే అత్యంత పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లను భారతదేశంలో మన బూత్ స్థాయి అధికారులు, సిబ్బంది మాత్రమే చేయగలరు " అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు జరిపే పద్ధతుల్లో ప్రస్తుతం మన దేశం ప్రపంచంలోని అన్ని పెద్ద దేశాల కంటే ముందుందని తమ ఎన్నికల అధికారులకు చెప్పినట్లు సీఈసీ తెలిపారు.




### ఓటర్లతో నేరుగా మాట్లాడనున్న సీఈసీ

బుద్గాంలోని ఫ్యాషన్ టెక్నాలజీ కాలేజీ (ఎన్ఐఎఫ్‌టీ) క్యాంపస్‌లో ఈ సమావేశం జరిగింది. ఓటర్లు, ఎన్నికల అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందితో మాట్లాడేందుకు, అలాగే పనులను పరిశీలించేందుకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఆదివారం శ్రీనగర్ వచ్చారు. ఆయన జమ్మూకశ్మీర్?లో మూడు రోజులపాటు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో జమ్మూకశ్మీర్‌లోని అందమైన లోయల్లో ఉండే ఓటర్లు అందరినీ కలిసి మాట్లాడతానని, ముఖ్యంగా గ్రామాల స్థాయిలో పనిచేసే సిబ్బందితో కలవడంపై ఎక్కువ దృష్టి పెట్టనున్నట్లు సీఈసీ చెప్పారు. కాగా, ఓటర్లతో బంధాన్ని పెంచుకోవడానికి, క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను మెరుగుపరచడానికి, ప్రజల్లో ఎన్నికలపై అవగాహన పెంచడానికి భారత ఎన్నికల సంఘం ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుందని, అందులో భాగంగానే సీఈసీ పర్యటన చేపట్టారని అధికారులు తెలిపారు.

## హర్మూజ్ సంక్షోభంలో భారత్ విజయం




ప్రపంచాన్ని కుదిపేసిన ఇంధన సంక్షోభ సమయంలో పరిస్థితిని భారత్ సమర్థంగా ఎదుర్కొందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. హర్మూజ్ జలసంధిని దాదాపు నాలుగు నెలలు మూసివేసినా దేశంలో ఇంధన సరఫరాపై ఎలాంటి ప్రభావం పడకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. టోల్ చెల్లించకుండానే 12కు పైగా ఎల్‌పీజీ నౌకలను హర్మూజ్ నుంచి తరలించామని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని పురీ పేర్కొన్నారు. ముడిచమురు దిగుమతులను ఒక్క దేశానికే పరిమితం చేయకుండా పలు దేశాల నుంచి తెప్పించామని చెప్పారు. దీంతో దేశంలో వంటగ్యాస్, ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడలేదన్నారు. సంక్షోభ సమయంలో దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తిని కూడా భారీగా పెంచామని వివరించారు. ఇంతకుముందు వంటగ్యాస్ ఉత్పత్తి చేయని రిఫైనరీలను కొద్ది రోజుల్లోనే మార్పులు చేసి ఎల్‌పీజీ తయారీకి సిద్ధం చేశామని చెప్పారు. దీంతో రోజుకు 35 వేల మెట్రిక్ టన్నులుగా ఉన్న ఉత్పత్తిని 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచగలిగామని తెలిపారు. వంటగ్యాస్ కొరత రాకుండా అల్జీరియా, జపాన్, కెనడా వంటి దేశాలతో కొత్త సరఫరా ఒప్పందాలు కుదుర్చుకున్నామని పురీ చెప్పారు. అమెరికా నుంచి అదనపు ఎల్‌పీజీ కార్గోలను కూడా తెప్పించామని వెల్లడించారు. దీంతో దేశీయ అవసరాలను పూర్తిగా తీర్చగలిగామని అన్నారు. ఇంధన ధరల భారం తగ్గించేందుకు కేంద్రం లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని గుర్తుచేశారు. అలాగే బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు వంటగ్యాస్ పంపిణీలో డిజిటల్ అథెంటికేషన్ విధానాన్ని తప్పనిసరి చేశామని చెప్పారు. ఈ చర్యల వల్ల ప్రపంచ ఇంధన సంక్షోభ ప్రభావం భారత వినియోగదారులపై పడకుండా కాపాడగలిగామని హర్దీప్ పేర్కొన్నారు.

## అమర్‌నాథ్ యాత్రకు శ్రీకారం..



ప్రతిష్ఠాత్మక శ్రీ అమర్‌నాథ్ జీ యాత్ర-2026 లాంఛనంగా ప్రారంభమైంది. సోమవారం పవిత్ర గుహాలయంలో 'ప్రథమ పూజ'ను శాస్త్రోక్తంగా నిర్వహించారు. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ కార్యక్రమంలో పాల్గొని, యాత్ర సన్నాహాలకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మంచులింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. "హర హర మహాదేవ్! శ్రీ అమర్‌నాథ్ జీ పవిత్ర గుహలో ప్రథమ పూజ నిర్వహించడం నిజంగా నా అదృష్టం. ఇది వార్షిక యాత్రకు లాంఛనమైన ప్రారంభం. బాబా బర్ఫానీ ఆశీస్సులతో ప్రజలందరూ శాంతి, శ్రేయస్సు, సంపూర్ణ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జులై 3న ప్రారంభమై, ఆగస్టు 28న శ్రావణ పౌర్ణమి, రక్షా బంధన్ పండుగలతో ముగుస్తుంది. మొత్తం 57 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగనుంది. యాత్రను సురక్షితంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మనోజ్ సిన్హా తెలిపారు. "యంత్రాంగం, పుణ్యక్షేత్రాల బోర్డు, సైన్యం, పోలీసులు, ఇతర భద్రతా దళాలు, స్థానిక ప్రజలు, సేవా ప్రదాతలు, వాలంటీర్లు అందరూ పూర్తి సమన్వయంతో పనిచేస్తున్నారు. భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందించడానికి సర్వం సిద్ధం చేశాం" అని ఆయన భరోసా ఇచ్చారు. భారీగా మెరుగుపరిచిన మౌలిక సదుపాయాలు, అదనపు సౌకర్యాలతో యాత్రికులకు స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. అనంతనాగ్ జిల్లాలోని కశ్మీర్ హిమాలయాల్లో, సముద్ర మట్టానికి 3,880 అడుగుల ఎత్తులో ఈ పవిత్ర గుహ ఉంది. ఇక్కడి మంచుతో సహజసిద్ధంగా ఏర్పడే శివలింగాన్ని భక్తులు శివుని దివ్య శక్తులకు ప్రతీకగా భావిస్తారు. యాత్రికులు ప్రధానంగా రెండు మార్గాల ద్వారా గుహకు చేరుకుంటారు. సంప్రదాయ పహల్గామ్ మార్గంలో ప్రయాణానికి నాలుగు రోజులు పడుతుంది. అయితే, బల్తాల్ బేస్ క్యాంప్ నుంచి వెళ్లే యాత్రికులు దర్శనం చేసుకుని అదే రోజు తిరిగి రావచ్చు.

### ఈ ఏడాది హెలికాప్టర్ సేవలు బంద్

ఈ ఏడాది యాత్రలో ఒక ముఖ్యమైన మార్పు చోటుచేసుకుంది. బేస్ క్యాంపులైన పహల్గామ్, బల్తాల్ నుంచి పవిత్ర గుహకు వెళ్లే మార్గాన్ని 'నో-ఫ్లై జోన్'గా అధికారులు ప్రకటించారు. ఈ కారణంగా, ఈ యాత్రలో భక్తులకు హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉండవని స్పష్టం చేశారు. యాత్రికులు ఈ మార్పును గమనించి, అందుకు అనుగుణంగా తమ ప్రయాణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# రాజ్యసభ ప్రతిపక్ష నేతగా మరోసారి మల్లికార్జున ఖర్గే

రాజ్యసభకు తిరిగి ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రతిపక్ష నేతగా మళ్లీ గుర్తింపు పొందారు. ఆయన పదవీకాలం ఈనెల 25తో ముగియనుండగా ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో తిరిగి ఎన్నికయ్యారు. దీంతో రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్ ఖర్గేను ప్రతిపక్ష నేతగా గుర్తించారు. ఈనెల 26నుంచి ప్రతిపక్ష నేతగా ఆయన నియామకం అమల్లోకి వస్తుందని రాజ్యసభ సెక్రటరీ జనరల్ ్రాజ మోదీ బులెటిన్ విడుదల చేశారు. అంతకుముందు రాజ్యసభ ఛైర్మన్ ఛాంబర్‌లో సోమవారం మల్లికార్జున ఖర్గే ప్రమాణం చేశారు. ఖర్గే చేత రాజ్యసభ ఛైర్మన్ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఖర్గే తన చేతిలో రాజ్యాంగ ప్రతిని పట్టుకుని హిందీలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. రాజ్యసభ సభ్యుడిగా మరోసారి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం, ప్రతిపక్ష నాయకుడిగా తన సేవలను కొనసాగిస్తానని ఖర్గే అన్నారు. రాజ్యసభకు తన పునఃనియమించడాన్ని, ప్రతిపక్ష నాయకుడిగా తనను కొనసాగించడాన్ని అపారమైన గర్వకారణంగా అభివర్ణించారు. అటు అధికారులు, పార్టీ నాయకత్వం, రాజకీయ సహచరులు అందించిన మద్దతుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.




"రాజ్యసభ సభ్యుడిగా మరోసారి ప్రమాణ స్వీకారం చేసే గౌరవం నాకు లభించింది. రాజ్యసభకు ప్రతిపక్ష నాయకుడిగా సేవలు కొనసాగించడం అపారమైన గర్వకారణం, బాధ్యత. నాకు నిరంతరం మద్దతు అందించిన భారత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు, డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు. కాంగ్రెస్ నాయకత్వానికి, ముఖ్యంగా సీపీపీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీకి, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి ధన్యవాదాలు. ఇంకా కాంగ్రెస్ పార్టీలోని తోటి సహచరులు, ఎంపీలకు, నా సుదీర్ఘ ప్రజా జీవితం, పార్లమెంటరీ సేవ ప్రయాణంలో అచంచలమైన విశ్వాసం, ప్రోత్సాహంతో నాకు అండగా నిలిచిన లెక్కలేనంత మంది పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లకు, ముఖ్యంగా ఇండియా బ్లాక్‌లోని సహచరులకు, ఇతర ప్రతిపక్షాల సహకారానికి నేను కృతజ్ఞుడను."


"రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో మరింత బలమైన సమన్వయం కోసం ఎదురుచూస్తున్నాను. తద్వారా మనమందరం కలిసి అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని మరింత జవాబుదారీగా చేయగలం. ప్రజల తీవ్రమైన ఆందోళనలు, ఆకాంక్షలు, గొంతులను మేము చిత్తశుద్ధితో, దృఢ విశ్వాసంతో, సంకల్పంతో లేవనెత్తుతూనే ఉంటాం. అదే మా ప్రధాన కర్తవ్యం. ఇది నా బాధ్యత కూడా. దీనిని నేను అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తాను." అని ఖర్గే ఎక్స్?లో రాసుకొచ్చారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే, బీజేపీ నేత తరుణ్ చుగ్ సహా ఎనిమిది మంది నూతన రాజ్యసభ ఎంపీలు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఖర్గే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా ప్రమాణ స్వీకారం చేయగా, మిగిలిన ఏడుగురు సభ్యులు రాజ్యసభ ఛాంబర్‌లో ప్రమాణం చేశారు.

నూతనంగా ప్రమాణం చేసిన వారిలో జితేంద్ర మేఘ్‌జీభాయ్ కంజారియా, మాన్‌సింగ్ మేరామన్ పర్మార్ (గుజరాత్), ఎం. నాగరాజ (కర్ణాటక), రాజేంద్ర హీరాలాల్ జైన్ (మహారాష్ట్ర), అధికారిమయుమ్ శారదా దేవి (మణిపుర్), అల్కా సింగ్ (రాజస్థాన్) ఉన్నారు. ఛైర్మన్ ఛాంబర్, సభలో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్, సభ నేత జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పాల్గొన్నారు.

# చైనా, మయన్మార్, బంగ్లాదేశ్ కారిడార్

**భారత్ ముందు మరో పెద్ద సవాల్**
**ఈశాన్యాన మన వ్యూహం మార్చాల్సిందేనా**
**చైనా, మయన్మార్, బంగ్లాదేశ్ ఎకనామిక్ కారిడార్ ప్రతిపాదన**
**భారత్‌కు వ్యూహాత్మకంగా సవాలు విసిరే అవకాశం ఉందని అంచనాలు- బంగాళాఖాతంలో చైనాకు బూస్ట్!**

ఇండో పసిఫిక్ ప్రాంతంలో పోటీ ముదురుతున్న వేళ భారత్ సహా చుట్టుపక్కల తన వ్యూహాత్మక ఉనికిని విస్తరించుకునేందుకు చైనా మరోసారి దూకుడుగా అడుగు వేసింది. పశ్చిమ సరిహద్దుల్లో పాకిస్థాన్‌తో కలిసి నిర్మిస్తున్న చైనా- పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (ఎకనామిక్ కారిడార్) తరహాలోనే ఇప్పుడు భారత్‌కు తూర్పు సరిహద్దుల్లో కూడా ఒక భారీ కారిడార్‌ను నిర్మించేందుకు చైనా ప్రణాళికలు రచిస్తోంది. భారత తూర్పు ప్రాంతానికి సవాల్ విసిరేలా చైనా ఇప్పుడు మరో కీలక ఆర్థిక ప్రాజెక్టును ముందుకు తీసుకొచ్చింది. బంగ్లాదేశ్, మయన్మార్ దేశాల్ని కలుపుతూ 'చైనా- మయన్మార్- బంగ్లాదేశ్ ఎకనామిక్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలనే చైనా ప్రతిపాదన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చితే బంగాళాఖాతం ప్రాంతంపై చైనా ప్రభావం మరింత పెరగడంతో పాటుగా భారత ఈశాన్య ప్రాంత భద్రత, కనెక్టివిటీ, ప్రాంతీయ వ్యూహంపైనా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఈ ప్రతిపాదన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రెహ్మాన్ మధ్య బీజింగ్‌లో జరిగిన సమావేశంలో చర్చకు వచ్చింది. సమావేశం అనంతరం బంగ్లాదేశ్ ప్రధానమంత్రి కార్యాలయ ప్రతినిధి మహదీ అమిన్ మాట్లాడుతూ, మయన్మార్ మీదుగా బంగ్లాదేశ్‌ను చైనాతో అనుసంధానించే ఆర్థిక కారిడార్ ఏర్పాటు చేసే అంశంపై ఇరు దేశాలు చర్చించినట్లు తెలిపారు. ఈ కారిడార్ ప్రధాన లక్ష్యం బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం సహా వాణిజ్యాన్ని విస్తరించడం, రహదారి, రైల్వే, సముద్ర మార్గ రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడమేనని ఆయన చెప్పారు. ఇంకా చిట్టగాంగ్, మోంగ్లా నౌకాశ్రయాల్ని ఆధునీకరించేందుకు చైనా ఆసక్తి చూపినట్లు వెల్లడించారు. చిట్టగాంగ్ పోర్టును ప్రాంతీయ వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేయాలని కూడా చైనా ప్రతిపాదించినట్లు తెలిపారు.



### భారత చికెన్స్ నెక్‌కు ముప్పు?

ఈ ప్రాజెక్ట్ అమలైతే చైనా యున్నాన్ ప్రావిన్స్ నుంచి మయన్మార్ మీదుగా బంగ్లాదేశ్, అక్కడి నుంచి బంగాళాఖాతం వరకు ఒక కీలక ఆర్థిక మార్గం ఏర్పడుతుంది. దీంతో బంగాళాఖాతాన్ని చైనాతో నేరుగా అనుసంధానించే వ్యూహాత్మక మార్గంగా మారే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలకు అత్యంత కీలకమైన సిలిగుడీ కారిడార్ సమీప ప్రాంతాల్లో చైనా ప్రభావాన్ని పెంచే అవకాశం ఉండటం వల్ల భారత్‌కు ఇది కీలక భద్రతా అంశంగా మారనుందని అభిప్రాయపడుతున్నారు. చికెన్స్ నెక్‌గా పిలిచే ఈ సిలిగుడీ కారిడార్ ద్వారానే భారత ప్రధాన భూభాగం ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానమై ఉంటుంది. ఈ ప్రాంతానికి సమీపంలో చైనా మద్దతుతో భారీ కనెక్టివిటీ ప్రాజెక్ట్ ఏర్పడితే భవిష్యత్తులో వ్యూహాత్మక ప్రభావం చూపే అవకాశాన్ని భారత్ పరిశీలిస్తోంది.

### మయన్మార్‌లో ఘర్షణలు- అంత ఈజీ కాదు!

ఈ ప్రతిపాదనను చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ విస్తరణలో భాగంగా కూడా విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే మయన్మార్‌లోని క్యాక్‌ప్యూ డీప్-సీ పోర్ట్, ప్రత్యేక ఆర్థిక మండలి, బంగ్లాదేశ్‌లో పోర్టులు, విద్యుత్ ప్రాజెక్టులు, రవాణా రంగాల్లో చైనా భారీగా పెట్టుబడులు పెట్టింది. ఇప్పుడు ఈ కొత్త కారిడార్ ద్వారా ప్రాజెక్టులన్నింటినీ ఒకే నెట్‌వర్క్‌గా అనుసంధానించే ప్రయత్నం జరుగుతోంది. మరోవైపు భారత్ ఇప్పటికే తన యాక్ట్ ఈస్ట్ పాలసీలో భాగంగా ఇండియా- మయన్మార్- థాయ్‌లాండ్ త్రైపాక్షిక రహదారి, కలాదాన్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్ట్, దీదీ×చీ, దీ×మీూజుజ వంటి కనెక్టివిటీ ప్రాజెక్టుల్ని అమలు చేస్తోంది. అయితే మయన్మార్‌లో కొనసాగుతున్న అంతర్గత ఘర్షణల కారణంగా ఈ ప్రాజెక్టులు ఆశించినంత వేగంగా ముందుకు సాగట్లేదు.

### 'ప్రభావం ఇప్పుడే అంచనా వేయలేం'

మయన్మార్‌లో ఒకప్పుడు భారత రాయబారిగా పనిచేసిన రాజీవ్ భాటియా ఈ ప్రాజెక్ట్ అమలుపై కొన్ని సందేహాల్ని వ్యక్తం చేశారు. గతంలో చైనా- భారత్- బంగ్లాదేశ్- మయన్మార్ కారిడార్ ఏర్పాటుకు కూడా ప్రయత్నాలు జరిగినా అవి విజయవంతం కాలేదని గుర్తుచేశారు. మయన్మార్‌లో ప్రస్తుత అంతర్గత భద్రతా పరిస్థితులు కొత్త ప్రాజెక్టుకు ప్రధాన అడ్డంకిగా మారే అవకాశం ఉందని చెప్పారు. ఇంకా పూర్తి ప్రణాళిక బయటకు వచ్చిన తర్వాతే భారత్‌పై ఈ కారిడార్ ప్రభావాన్ని స్పష్టంగా అంచనా వేయొచ్చని అభిప్రాయ పడ్డారు. ఇక బంగ్లాదేశ్ ఇటు భారత్, అటు చైనా రెండింటితో సమానంగా సంబంధాలు కొనసాగిస్తూ ఆర్థిక ప్రయోజనాల్ని గరిష్ఠంగా పొందే వ్యూహాన్ని అనుసరిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. భారత్‌తో స్నేహపూర్వక సంబంధాల్ని కొనసాగిస్తూనే చైనా నుంచి కూడా పెట్టుబడుల్ని ఆకర్షిస్తోంది. మొత్తంగా చూస్తే ఈ కొత్త ఎకనామిక్ కారిడార్ కేవలం వాణిజ్య ప్రాజెక్టు మాత్రమే కాదు. బంగాళాఖాతంలో చైనా ప్రభావాన్ని మరింత విస్తరించే వ్యూహాత్మక ప్రయత్నంగా కూడా దీన్ని చూస్తున్నారు. ఈ ప్రాజెక్టు మరింత ముందుకు వెళ్తే భారత తన తూర్పు ప్రాంత కనెక్టివిటీ, ఈశాన్య రాష్ట్రాల మౌలిక సదుపాయాలు, ప్రాంతీయ దౌత్య వ్యూహాన్ని మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# రూ.30 వేల కోట్ల బకాయిలు ఇవ్వకపోతే భారీ ఉద్యమం తప్పదు

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని బొప్పరాజు వెంకటేశ్వర్లు కలిశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ ఆమెకు వినతిపత్రం సమర్పించారు.

రాష్ట్ర ప్రభుత్వం ముందు బొప్పరాజు పలు కీలక డిమాండ్లను ఉంచారు. 'గత ప్రభుత్వం హయాంలో ఉద్యోగులకు సంబంధించి సుమారు రూ. 30 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటి చెల్లింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి. ఉద్యోగులకు కొత్త పీఆర్సీ (వేతన సవరణ సంఘం) ఇచ్చేందుకు తక్షణమే కమిషన్‌ను నియమించాలి. పీఆర్సీ నివేదిక వచ్చి అమలు జరిగే వరకు, ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలి. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం బకాయిలను వెంటనే మంజూరు చేయాలి. ఉద్యోగులకు రావాల్సిన లీవ్ ఎరియర్స్, సరెండర్ లీవ్ నగదును తక్షణమే విడుదల చేయాలి' అని కోరారు.

"ఐదు డీఏలు సుమారుగా 10 శాతం పైన 100కి 10 రూపాయల పైన ఈరోజు ప్రభుత్వం విడుదల చేయాల్సిన బకాయిలే ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక, అది కాకుండా ఈ రెండు సంవత్సరాల నుంచి ఆ డీఏలకి ఏరియర్స్ కింద ఎన్ని వేల కోట్లు రావాలో లెక్కేయండి, ఇవి ఎప్పుడు చెల్లిస్తారో చెప్పండి. ఇంతవరకు ప్రకటన లేదు, ఏరియర్స్ సంగతి లేదు. అదేవిధంగా మూడు సంవత్సరాల క్రితం నుంచి అమలు కావాల్సినటువంటి పీఆర్సీ, ఈరోజుకు ఆ పీఆర్సీ కమిషన్ నియామకం కూడా లేదు. 'మేము అధికారంలోకి రాగానే మంచి ఐఆర్ ప్రకటిస్తాం' అని చెప్పినటువంటి ప్రభుత్వం, ఆ ఊసే ఇప్పుడు ఎత్తడం లేదు. ?ఈరోజు ఒక్క సరెండర్ లీవ్ కూడా పోలీసులయితే చాలా బాధపడేటువంటి పరిస్థితి.



దాదాపు 7 వేల కోట్ల పైచిలుకు సరెండర్ లీవ్ల బకాయిలు ఉన్నాయంటే ఆలోచించండి. అంటే గత ప్రభుత్వంలో ఉన్నటువంటి వేల కోట్ల బకాయిల లెక్కలు చెప్పట్లేదు. ఎవరెవరికి ఎంతెంత చెల్లించాలో చెప్పమంటే చెప్పరు. ఈ ప్రభుత్వ హయాంలో మీరు వచ్చిన తర్వాత ఆర్థికంగా ఏ ఒక్క ప్రయోజనానికి కూడా మాకు ఏమి ఇవ్వాలో, ఏమి ఇవ్వకూడదో చర్చించినటువంటి దాఖలాలు కూడా లేవు." – బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్

**సన్నాహక సభల షెడ్యూల్**

ఆర్థికపరమైన ఇబ్బందులతో రాష్ట్రంలోని ఉద్యోగులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని బొప్పరాజు తెలిపారు. వారిని పోరాటానికి సన్నద్ధం చేసేందుకు ఏపీ జేఏసీ అమరావతి కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు. జూలై 12వ తేదీన శ్రీకాకుళం జిల్లాలో 'ఉద్యమ సన్నద్ధత తొలి సభ'ను భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత జూలై 21న అనంతపురంలో రెండో సభను నిర్వహించేందుకు ప్లాన్ చేశామన్నారు. అనంతరం రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఇలాంటి సన్నాహక సభలు నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని బొప్పరాజు స్పష్టం చేశారు. ఏపీ ఎన్జీవోలతో పాటు కలిసివచ్చే ఇతర అన్ని ఉద్యోగ సంఘాలను ఏకం చేస్తామన్నారు.

# గాజువాక నుంచి భోగాపురం విమానాశ్రయానికి ఎలక్ట్రిక్ బస్సులు

-మొదటిపేజీ తరువాయి

ప్రాథమికంగా గుర్తించింది. ప్రయాణ సమయం, విమాన సర్వీసుల వేళలను ఆధారంగా చేసుకొని బస్సులు నడపనున్నారు.

**రెండో రూటు**

గాజువాక నుంచి సింధియా మీదుగా భోగాపురం (రైల్వేస్టేషన్, బస్టాండ్, వీఎంఆర్డీఏ పార్కు, రుషికొండ, ఐటీ హిల్స్, మారికవలస, ఆనందపురం)

ఈ ప్రాంతాల్లో లాంజ్‌లు: విమాన ప్రయాణికుల కోసం తొమ్మిది చోట్ల వెయిటింగ్ లాంజ్‌లు ఏర్పాటు చేయనున్నారు. 30 నుంచి 40 మంది ప్రయాణికులకు సరిపోయేలా వీటిని నిర్మించనున్నారు. అవసరమైతే బోర్డింగు పాసులు అందులోనే తీసుకొని లగేజి అక్కడే వదిలేసి నేరుగా విమానం ఎక్కించేలా ఆలోచన చేస్తున్నారు.


**ప్రతి అరగంటకు ఒక బస్సు**

మొదటి దశలో ఆటోనగర్, ఎన్ఏడీ, గురుద్వారా, వెంకోజిపాలెం, ఎండాడ వద్ద ఆ లాంజ్‌లను ఏర్పాటు చేసి తర్వాత హనుమంతువాక, ఆర్టీసీ కాంప్లెక్సు, వీఎంఆర్డీఏ పార్కు, రైల్వేస్టేషన్ వద్ద అందుబాటులోకి తేనున్నారు. ప్రతి అరగంటకు ఒక బస్సు అక్కడికి వచ్చేలా ప్రణాళిక రచిస్తున్నారు. కొన్ని బస్సులు కేవలం లాంజ్‌ల వద్దే ఆగేలా, మరికొన్ని మద్దిలపాలెం, మురళీనగర్, షీలానగర్, మధురవాడ, కొమ్మాది, ఆనందపురం వద్ద కూడా నిలిపేలా అదనపు స్టేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**మొదటి దశలో 20 విద్యుత్తు బస్సులు**

విశాఖ నుంచి భోగాపురానికి మొదటి దశలో 20 విద్యుత్తు బస్సులు నడపనుండగా డిమాండు ఆధారంగా వాటిని 50 వరకు పెంచనున్నారు. గాజువాక – భోగాపురం రూట్లో పది, సింధియా మీదుగా మరో పది నడపనున్నారు. ప్రయాణికుల డిమాండ్ ఉంటే అదివివరం రూటూ పరిశీలించనున్నారు.

పుణె నుంచి విద్యుత్తు బస్సులు: త్వరలో ప్రయోగాత్మక



పరిశీలన చేస్తామని ఆర్టీసీ ఆర్ఎం అప్పల నాయుడు అన్నారు. ఆయన మాట్లాడుతూ " జులై మొదటి వారంలో పుణె నుంచి విద్యుత్తు బస్సులు విశాఖ వస్తున్నాయి. వచ్చిన వెంటనే ప్రయోగాత్మకంగా పరిశీలన చేపట్టనున్నాం. ఇప్పటికే రూటు పరిశీలన సర్వే పూర్తయింది. ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా బస్‌స్టాప్‌లు ఏర్పాటు చేస్తాం " అని తెలిపారు.

**యూడీఎఫ్ ఛార్జీలు**

భోగాపురం విమానాశ్రయం నుంచి వివిధ ప్రాంతాలకు బయలుదేరే దేశీయ ప్రయాణికులకు రూ.835 చొప్పున, అలాగే ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి చేరుకునే ప్రయాణికులకు రూ.355 చొప్పున యూడీఎఫ్ ఛార్జీలు వర్తించనున్నాయి. ఇక అంతర్జాతీయ సర్వీసుల విషయానికి వస్తే భోగాపురం నుంచి విదేశాలకు బయలుదేరే అంతర్జాతీయ ప్రయాణికులకు రూ.1,255 గానూ, విదేశాల నుంచి నేరుగా ఇక్కడికి వచ్చే ప్రయాణికులకు రూ.545 గానూ ఈ తాత్కాలిక రుసుములను ఇటీవల ఖరారు చేశారు.

**అభివృద్ధికి సరికొత్త బాటలు**

ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో, ప్రాజెక్ట్ సంసిద్ధతపై ముందడుగు పడింది. ఏపీలో సరికొత్త గ్రీన్?ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తోంది. ఏదైమైనా భోగాపురం విమానాశ్రయం పూర్తైతే ఏపీలో ఉన్న పర్యాటక సామర్థ్యాన్ని వెలికితీస్తుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన ఈ ప్రాజెక్ట్ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడంతో పాటు పెట్టుబడులను కూడా ఆకర్షిస్తుంది. ఈ ప్రాంతాన్ని ప్రపంచ విమానయాన, వాణిజ్య పటంలో సుస్థిరంగా నిలుపుతుంది.

# ఏపీ కేజీఎఫ్...జొన్నగిరి

**కర్నూలు :** మార్కెట్లోకి ఆంధ్ర బంగారం వచ్చేసింది. మేడిన్ ఆంధ్ర బంగారానికి మార్కెట్లో చోటు దక్కింది. కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ మైన్స్ నుంచి గోల్డ్ మార్కెట్లోకి తీసుకొచ్చారు. జియో మైసూర్ సంస్థ తయారుచేసిన 50 గ్రాములు, 100 గ్రాములు, 500 గ్రాముల బిస్కెట్లు షాపుల్లో కనిపిస్తున్నాయి. ఏపీ మ్యాప్ తో పాటు జొన్నగిరి గోల్డ్ మైన్స్ పేరుతో ముద్రవేశారు. ప్రస్తుతం కర్నూలులోని షరాబు బజారుకు చెందిన కొందరు వ్యాపారుల దగ్గర ఈ బిస్కెట్లు లభిస్తున్నాయి. బంగారం స్వచ్ఛత తెలిసేలా 999 నెంబర్ కూడా ముద్ర వేశారు. 24 క్యారెట్ల స్వచ్ఛత ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధరల ప్రకారం ఈ 500 గ్రాముల బిస్కెట్ విలువ అక్షరాల రూ.75 లక్షలు పై మాటే. జొన్నగిరి గోల్డ్ మైన్స్ నుంచి ప్రస్తుతానికి 100 కిలోలు మాత్రమే ఉత్పత్తి చేసి విక్రయించినట్లు కర్నూలు బంగారం వ్యాపారులు చెబుతున్నారు.ఇటీవల కర్నూలు జిల్లాలో జొన్నగిరి ప్రాంతంలో దేశంలోనే అతిపెద్దదైన ప్రైవేట్ బంగారు గొనుల ప్రాజెక్టు ఉత్పత్తి మొదలైంది. 405 కోట్ల ఖర్చుతో ఇక్కడ బంగారాన్ని ఉత్పత్తి చేయడం మొదలుపెట్టారు. జొన్నగిరి ప్రాంతంలో తయారైన బంగారాన్ని బయటకు విడుదల చేశారు. బ్రాండ్ ఏపీ పేరుతో ఈ బంగారాన్ని విక్రయిస్తున్నారు. రాయల్టీ రూపం లో జొన్నగిరి ద్వారా భారీగానే ఏపీ ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.జొన్నగిరి వల్ల కర్నూలు జిల్లా స్వర్ణ గిరిగా మారిపోయింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఇప్పుడు మరో కేజీఎఫ్ ఆంధ్రప్రదేశ్లో వెలుగులోకి వచ్చింది. అది కూడా చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పంలోని గడుపల్లె మండలంలోని చిగురు గుంట ప్రాంతంలో ఉంది.సరిగా 2001లో ఇక్కడ గోల్డ్ మైన్స్ మూతపడ్డాయి. ఇప్పుడు వాటిని తెరిపించేందుకు ఏపీ ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇటీవల ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. ఇందులో రెండు కంపెనీలు పాల్గొన్నారు. గతంలో 263 హెక్టార్లలో ఇక్కడి గనులు విస్తరించి ఉన్నాయి. తాజాగా నిర్వహించిన సర్వేలో మరో తొమ్మిది హెక్టార్లను ఇందులో కలిపారు. గత ఏడాది ఇక్కడి బంగారు నిక్షేపాలపై అధికారులు సర్వే చేశారు. నివేదిక కూడా అందించారు. ఆ నివేదిక ప్రకారం ఇక్కడ 18 లక్షల టన్నుల ముడి బంగారు ఖనిజం ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు.. ఒక టన్ను ముడి ఖనిజం నుంచి దాదాపు 5.5 గ్రాముల బంగారం లభిస్తుంది. ఈ ప్రకారం అక్కడ 8.5 టన్నుల బంగారం ఉండవచ్చని సమాచారం. ఒకవేళ ఈ మైండ్స్ మళ్లీ మొదలయితే 5000 మందికి ఉపాధి లభిస్తుంది.వాస్తవానికి ఈ గని ఇప్పటిది కాదు. దశాబ్దాల క్రితమే ఇక్కడ ముడి ఖనిజాన్ని తవ్వారు. అప్పట్లో గుడిపల్లె మండలంలో రెండు ప్రాంతాలలో గోల్డ్ మైన్స్ ఉన్నాయని గుర్తించారు. బిసానత్తం ప్రాంతంలో 1968, చిగురు గుంటలో 1978లో తవ్వకాలు మొదలుపెట్టారు. నాడు ఎంఈసిఎల్ సంస్థ ఆధ్వర్యంలో తవ్వకాలు ప్రారంభించారు. ఇక్కడ లభించే క్వార్జ రాయిని వెలికి తీసి.. విక్రయించడం మొదలుపెట్టారు. ఎంఈసిఎల్ దాదాపు 10 సంవత్సరాలపాటు క్వార్జ్ ను వెలికి తీసింది. నాడు కేజీఎఫ్ లోని భారత్ గోల్డ్ మైనింగ్ లిమిటెడ్ కు అందించింది. అయితే ఆర్థిక ఇబ్బందుల్లో ఈ సంస్థ చెప్పుకోవడంతో ఘనుల నిర్వహణ కష్టంగా మారింది. ఆ తర్వాత ఇక్కడి గనులను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ బీజీఎమ్ఎల్ 1982లో విక్రయించింది. 2001 వరకు ఇక్కడ బిజీ ఎంఎల్ సంస్థ ముడి ఖనిజాన్ని వెలికి తీసింది. ఆ తర్వాత అనేక సమస్యలు ఎదురు కావడంతో ఈ గనులను మూసివేస్తూ బిజిఎంఎల్ నిర్ణయం తీసుకుంది. ఈ గనులకు సంబంధించి 263ఎ హెక్టార్ల భూమిని 2011లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపిక చేసింది. బంగారం అన్వేషణలో భాగంగా 150 బోర్లు డ్రిల్ చేసింది.త్వరలో పూర్తిస్థాయిలో వినియోగదారుల కోసం మార్కెట్లోకి విడుదల చేస్తామని చెబుతున్నారు. ఈనెల 24న సీఎం ప్రారంభించిన వెంటనే కర్నూలుకు చెందిన బంగారం వ్యాపారులు కామిశెట్టి జగదీష్, చక్రవర్తి, శ్రీహరి మూర్తి తో పాటు పలువురు వ్యాపారులు బంగారాన్ని కొనుగోలు చేశారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగానే ఈ బంగారాన్ని అందుకున్నారు. ఓ వ్యాపారి ఒక గోల్డ్ బిస్కెట్ను వినియోగదారులకు విక్రయించినట్లు కూడా చెప్పారు. అయితే ఏపీ బంగారం దేశీయ మార్కెట్లోకి ప్రవేశించడం మాత్రం నిజంగా శుభపరిణామం.జొన్నగిరి గోల్డ్ మైనింగ్ తో విదేశీ మరకద్రవ్యం దేశం దాటిపోదంటున్నారు వ్యాపారులు. ప్రస్తుతానికి ప్రభుత్వం ఎలాంటి పన్నులు, రాయితీలు లేవు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారానికి ఏ పన్నులు వర్తిస్తాయో.. జొన్నగిరిలో బంగారానికి కూడా వర్తిస్తాయని చెబుతున్నారు. కర్నూలు జిల్లాలో ఈ గోల్డ్ మైనింగ్ ప్రారంభం కావడంతో.. జువెలరీ క్లస్టర్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**మార్కెట్లో సందడి**

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారిగా రాష్ట్రంలోనే తవ్వకాల ద్వారా వెలికితీసిన మేలిమి బంగారం మార్కెట్లోకి వచ్చింది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి గోల్డ్ మైన్‌లో ఉత్పత్తి చేసిన 99శాతం స్వచ్ఛత కలిగిన బంగారు బార్లు ఇప్పుడు కర్నూలు నగరంలోని షరాఫ్ బజార్‌లోని జ్యువెలరీ దుకాణాల్లో అందుబాటులోకి వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సింబల్‌తో రూపొందించిన ఈ బంగారం వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటోంది.2015 నుంచి జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జొన్నగిరిలో బంగారు నిక్షేపాల వెలికితీత కొనసాగుతోంది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ బంగారం ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో రాష్ట్రంలోనే తొలిసారిగా ఉత్పత్తి అయిన బంగారం ప్రజలకు అందుబాటులోకి రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## త్వరలో రాష్ట్ర విద్యారంగంలోకి ఏఐ ట్యూటర్

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమం ఆద్యంతం స్ఫూర్తిదాయకంగా, ఆసక్తికరంగా సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 'డ్రీమ్ వాల్స్', 'గ్రాటిట్యూడ్ వాల్స్'పై విద్యార్థులు రాసిన మాటలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని లోకేశ్ తెలిపారు. విద్యార్థులు అద్భుతమైన సలహాలు ఇచ్చారని, వారిలో కొంతమంది అయినా రాజకీయాల్లోకి వస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. తాను రాజకీయాల్లో ఉండటం వల్లే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విద్యా సంస్కరణలు ఏపీలో తీసుకురాగలుగుతున్నానని అన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ ఆకాంక్షలు, సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కాకినాడకు చెందిన క్రాంతి అనే విద్యార్థి స్కూలు స్థాయి నుంచే కంప్యూటర్ ఆపరేటింగ్ సిస్టమ్‌పై శిక్షణ, మోటివేషన్ క్లాసులు, లైబ్రరీల అవసరాన్ని ప్రస్తావించారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ.. రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలను ప్రక్షాళన చేస్తున్నామని, పుస్తకాలు చదవడం ద్వారా సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. మండలం, నియోజకవర్గం, జిల్లా, జోనల్ స్థాయిలో లైబ్రరీలను బలోపేతం చేస్తామని, ఏడాదిలోగా అమరావతిలో ప్రపంచస్థాయి గ్రంథాలయాన్ని నిర్మించబోతున్నామని హామీ ఇచ్చారు. మరో విద్యార్థిని అన్నపూర్ణేశ్వరి ఎన్‌సీసీ, కంప్యూటర్ ల్యాబ్ కావాలని కోరగా, త్వరలోనే రాష్ట్రంలోకి ఏఐ ట్యూటర్‌ను తీసుకువస్తున్నామని, అలాగే ఏపీకి ప్రత్యేకంగా ఎన్‌సీసీ స్టేట్ డైరెక్టరేట్‌ను కేంద్రం మంజూరు చేసిందని శుభవార్త తెలిపారు.

**విద్యార్థుల భావోద్వేగ కథలు.. మంత్రి భరోసా**

కార్యక్రమంలో పలువురు విద్యార్థులు తమ వ్యక్తిగత కష్టాలను, ఉన్నత లక్ష్యాలను పంచుకున్నారు. కదిరికి చెందిన షేక్ చాందిని, ఇంటర్‌లో 1000కి 991 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచానని, తన తండ్రి గుండె జబ్బుతో బాధపడుతున్నారని, ఆయన కోసమే కార్డియాలజిస్ట్ కావాలనుకుంటున్నానని తెలిపింది. నీట్ కోసం కోచింగ్ ఇప్పించాలని కోరగా, అందుకు పూర్తి సహాయం అందిస్తానని లోకేశ్ భరోసా ఇచ్చారు. టెక్కలికి చెందిన అనన్యశ్రీ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, భవిష్యత్తులో ఐఏఎస్ అధికారిణిగా విజన్ 2047 సాధనకు కృషి చేస్తానని చెప్పింది. ఆత్మకూరుకు చెందిన షేక్ అనీషా, పాఠశాల స్థాయి నుంచే పోటీపరీక్షలకు శిక్షణ ఇవ్వాలని కోరగా, రాబోయే ఐదేళ్లలో 10, 11, 12 తరగతుల విద్యార్థులు చదువుతో పాటు కాంపిటీటివ్ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రణాళిక రచిస్తామని లోకేష్ వెల్లడించారు. ప్రకాశం జిల్లా విద్యార్థి పవన్ సాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శిక్షణ కోరగా.. రాబోయేది ఏఐ విప్లవమని, పాఠశాల స్థాయి నుంచే ఏఐ ల్యాబ్స్, ఫండమెంటల్స్‌పై శిక్షణ ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**చదువు మధ్యలో ఆగకూడదు.. అండగా ఉంటా**

అనంతపురం జిల్లా నార్పలకు చెందిన మనీష, తన తండ్రి చదివించలేని పరిస్థితుల్లో ఉన్నారని కన్నీటిపర్యంతమవ్వగా, మంత్రి లోకేష్ చలించిపోయారు. "ధైర్యంగా ఉండు, నీ చదువుకు నేను సాయం చేస్తా" అని హామీ ఇచ్చారు. కుటుంబ పరిస్థితుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువు మధ్యలో ఆపకూడదనేదే తన లక్ష్యమని, అలాంటి వారిని గుర్తించి చేయూతనిస్తామని చెప్పారు. ప్రకాశం జిల్లాకు చెందిన భాగ్యం అనే విద్యార్థిని, చిన్నతనంలోనే పెళ్లయినా ఆరేళ్ల తర్వాత మళ్లీ చదువు ప్రారంభించి ఒకేషనల్ కోర్సులో 990 మార్కులతో టాపర్‌గా నిలిచానని, ఇప్పుడు డిగ్రీ చదవాలని ఉందని చెప్పగా, ఆమెకు కూడా సాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఓ విద్యార్థిని అడిగిన ప్రశ్నకు సమాధానంగా, తాను ఎప్పుడూ బట్టీ కొట్టలేదని, తన బలం అప్లికేషన్, ఎగ్జిక్యూషన్, క్రిటికల్ థింకింగ్ అని లోకేశ్ తన విద్యార్థి జీవితాన్ని గుర్తుచేసుకున్నారు. శంఖవరం విద్యార్థిని స్వాతి తన గ్రామంలోని రోడ్డు దశాబ్దాలుగా అధ్వానంగా ఉందని చెప్పగా, మూడు నాలుగు నెలల్లో రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చారు. విద్యార్థులకు శారీరక విద్యతో పాటు మానసిక ఆరోగ్య అవగాహన కూడా కల్పించాలని విశాఖ విద్యార్థి శ్రీహర్ష చేసిన సూచనను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమం కేవలం సత్కారాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల ఆశలు, ఆకాంక్షలకు, ప్రభుత్వ విధాన రూపకల్పనకు వారధిగా నిలిచింది.

## ఐకానిక్‌గా అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలు

-మొదటిపేజీ తరువాయి

టీ, షాపూర్ జీ పల్లోంజి, మెగా ఇంజినీరింగ్, ఎన్సీసీ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "హైదరాబాద్ ప్లస్‌గా అమరావతిని నిర్మిస్తున్నాం. ఇది యావత్ దేశానికి గర్వకారణంగా నిలవాలి. అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా రూపుదిద్దుకుంటున్న అమరావతిలో మేం భాగస్వాములం అయ్యామన్న ఆలోచనతో కాంట్రాక్టర్లు పనిచేయాలి" అని సూచించారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత గడువు కంటే ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్లు రాష్ట్రానికి ఐకానిక్ నిర్మాణాలుగా నిలిచిపోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం రాజధాని పరిధిలో రూ.50,999 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. హౌసింగ్, ట్రంక్ ఇన్‌ఫ్రా, ఎల్పీఎస్ ఇన్‌ఫ్రాతో పాటు కీలకమైన ప్రభుత్వ భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. పనుల వేగవంతానికి అవసరమైన యంత్రాలు, మానవ వనరులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5,140కి పైగా భారీ యంత్రాలు పనుల్లో నిమగ్నమై ఉన్నాయని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ముఖ్యమంత్రికి వివరించారు. భవిష్యత్తులో వరద ముంపు సమస్యలు తలెత్తకుండా కొండవీటి వాగు, పాలవాగులను వెడల్పు చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు ఐదేళ్ల పాటు రాజధాని నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేశారని, రెండేళ్లుగా తాము మళ్లీ పనులను గాడిలో పెట్టామని చంద్రబాబు గుర్తుచేశారు. దేశంలోని పవిత్ర క్షేత్రాల నుంచి మట్టి, నీరు తెచ్చి పునీతం చేసిన ఈ ప్రాంతంలో నిర్మాణాలను అడ్డుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని, అయినా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించేందుకు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం అవుతానని తెలిపారు. నిర్మాణాలు పూర్తయ్యాక, ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ సమీక్షలో సీఆర్డీఏ అధికారులు, వివిధ కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసే అవకాశాన్ని ప్రజలకు కల్పించాలి: సీఎం చంద్రబాబు

: ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఆన్‌లైన్?లో ఫిర్యాదులు చేసే అవకాశాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు మనమిత్ర వాట్సాప్‌లో కూడా ఫిర్యాదులు చేసే అవకాశం కల్పించాలన్నారు. వాయిస్ మెసేజ్?లు చేసిన వాటిని కూడా ఫిర్యాదులుగా స్వీకరించేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు లేకుండా చూడాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో సుమారు మూడు వేల ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్య ఉందని దీనిని మూడు నెలల్లో పరిష్కరించాలని చెప్పారు. ఈ మేరకు నెట్‌వర్క్ సంస్థలతో మాట్లాడాలని సూచించారు. నవచేతన పేరుతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ చేపట్టిన ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్?మెంట్ స్క్రీనింగ్ విధానంపై సమావేశంలో అధికారులు, ముఖ్యమంత్రికి ప్రజంటేషన్ ఇచ్చారు. పిల్లల ఎదుగుదల, వారి మానసిక, శారీరక పరిస్థితులను అధ్యయనం చేస్తున్నట్టు అధికారులు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 33,949 మంది పిల్లలను స్క్రీనింగ్ చేసినట్టు అధికారులు చంద్రబాబుకు వివరించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేవారితో పాటు ఇళ్లకు కూడా వెళ్లి స్క్రీనింగ్ చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్క్రీనింగ్‌తో పాటు ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై పైలట్ ప్రాజెక్ట్ అమలు చేయనున్నట్లు వెల్లడించారు. మరోవైపు సీఎం సూచనల మేరకు క్షేత్రస్థాయి పర్యటనల విషయంలో సర్క్యులర్ జారీ చేశామని అధికారులు చంద్రబాబుకు వివరించారు. ఈ మేరకు నెలలో సెక్రటరీలు 3 రోజులు, హెచ్ఓడీలు 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సర్క్యులర్ జారీ చేసినట్టు తెలియజేశారు. పీజీఆర్ఎస్ విధానం మరింత మెరుగ్గా పనిచేసేలా స్టాండర్ట్ ఆపరేటివ్ ప్రోసీజర్స్ జారీ చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు. ఈ క్రమంలో స్పందించిన చంద్రబాబు సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ పరిష్కారాలు చూపాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులను వెంటపెట్టుకుని సీఎం చంద్రబాబు ఆర్టీజీఎస్ కేంద్రానికి వచ్చారు. ఆర్టీజీఎస్ పనితీరును ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ సీఐఐ ప్రతినిధులకు వివరించారు

# అక్షరారంభానికి అభయాంజనేయుని సాక్షిగా.....
# 40 మంది చిన్నారులతో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**చూచురేవులగూడెంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస వేడుక.. చిన్నారుల విద్యా ప్రస్థానానికి శుభారంభం**

**చిన్నారులు భవిష్యత్తుకు అక్షర దీపం వెలిగించిన గీద శ్రీనివాస్....**





**కూనవరం, జూన్ 29:** ప్రజా జ్యోతి పోలవరం జిల్లా కూనవరం మండలం చూచురేవులగూడెం గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుమారు 40 మంది చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ విద్యా జీవితానికి తొలి అడుగు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలల హక్కుల కమిషనర్ నెంబర్ ఉండవల్లి గాంధీ బాబు హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. అలాగే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నోముల రామారావు, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ పోలవరం జిల్లా ఆర్గనైజర్ గీద శ్రీనివాసరావు పాల్గొని చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆలయ వాతావరణంలో నిర్వహించిన ఈ సామూహిక అక్షరాభ్యాసం గ్రామంలో విద్య పట్ల అవగాహనను పెంపొందించేలా, చిన్నారుల్లో చదువుపై ఆసక్తిని పెంచేలా సాగింది. ఈ సందర్భంగా ప్రతి చిన్నారి ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని అతిథులు ఆకాంక్షించారు.

## జిన్నూరులో పి ఎల్ రాజు జయంతి వేడుకలు.

**ఇద్దరు విద్యార్థులకు రూ. 20వేలు ప్రతిభా పురస్కారం.**

**పేదలకు దుప్పట్లు పంపిణీ .**



**పాలకొల్లు ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. జూన్ 29.** చక్ర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పెన్మెత్స లక్ష్మీపతి రాజు (పి యల్ రాజు )జయంతి వేడుకలను ఆయన స్వస్థలమైన జిన్నూరులో వారి కుటుంబసభ్యులు ఘనంగా నిర్వహించారు తొలుత పి యస్ రాజు, ఆయన సతీమణి పి సీతమ్మల చిత్రపటాలకు మాజీ సొసైటీ అధ్యక్షులు పి సుబ్బరాజు స్థానిక పెద్దలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మే లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులు వై. స్నేహిత్ కుమార్, మీసాల సాహితి లకు ఒక్కొక్కరికి పది వేల రూపాయలు చొప్పున చెక్కులను అందచేశారు. 10మంది పేద వృద్ధ మహిళలకు దుప్పట్లు అందచేశారు. మెరిట్ విద్యార్థులకు 10వేల రూపాయలు చొప్పున బహుమతులు అందచేసినందుకు పియల్ ల్ రాజు కుమారులయిన గోపాలరాజు, వెంకటపతి రాజు (వర్మ) లకు, ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజుకు విద్యార్థుల తల్లి తండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైర్రాజు శ్రీనివాసరాజు, పెన్మెత్స సూర్యనారాయణ రాజు (సూరిబాబు ) భూపతిరాజు సూర్యనారాయణ రాజు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సి హెచ్ శివజ్యోతి ఉపాధ్యాయులు వి యన్ యన్ మూర్తి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రావిపాడులో సందడిగా శ్రామికుల వేడుక.. ఆత్మీయంగా కలిసిన మంత్రి నిమ్మల.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 29.** పేదల సేవే మా సేవ కార్యక్రమంలో భాగంగా పోడూరు మండలం రావిపాడు గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉపాధి హామీ శ్రామికుల వేడుక ఆత్మీయ కలయిక ఆనందోత్సాహాల నడుమ జరిగింది. పెద్ద సంఖ్యలో హాజరైన మహిళా శ్రామికులు ఆటలు, పాటలతో ఉల్లాసంగా గడిపి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన కుర్చీల ఆటలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. విజేతలకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం లక్కీ డ్రా ద్వారా ఎంపికైన మహిళలకు చీరలను బహూకరించడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రామికులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రామికులకు భోజనాలు వడ్డించి ఆత్మీయతను చాటుకున్నారు. కార్యక్రమం మొత్తం కుటుంబ వాతావరణాన్ని తలపిస్తూ శ్రామికులకు చిరస్మరణీయ అనుభూతిని కలిగించింది. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ శ్రామికుల శ్రమ కష్టం తెలిసిన తెలిసిన వ్యక్తిగా గౌరవించి భోజనాలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ పి రామభద్రరాజు క్లస్టర్ ఇంచార్జి జి సూర్యనారాయణ రాజు నీటి సంఘం అధ్యక్షులు డి దొరబాబు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి పౌర్ణమికి శ్రీ శివ చెన్నకేశవ స్వామి ఆలయంలో అన్నదాన సంప్రదాయం

**ముందుకొస్తున్న దాతలు**



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని శ్రీ శ్రీ శ్రీ శివ చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. వందలాది మంది భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కీర్తిశేషులు బచ్చు బాల గురివిరెడ్డి జ్ఞాపకార్థంగా వారి సతీమణి బచ్చు ఈశ్వరమ్మ, కుమారులు, మనవళ్లు, మనవరాళ్లు తమ సొంత ఖర్చులతో ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసి, అందరికీ ప్రేమతో అన్నప్రసాదాన్ని వడ్డించారు. అంతేకాకుండా, గత కొద్ది నెలలుగా ప్రతి పౌర్ణమి రోజున శ్రీ శ్రీ శ్రీ శివ చెన్నకేశవ స్వామి ఆలయంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ప్రతి నెలా కొత్త దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామంలో అన్నదాన సంప్రదాయం నిరంతరంగా కొనసాగుతుండటంపై భక్తులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ధార్మిక, సేవా కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. దగ్రామ ప్రజల సహకారంతో పౌర్ణమి అన్నదానం వైభవంగా

## క్రిస్టియన్ మతం ఉంటే ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేస్తామన్న కోర్టుతీర్పును పునర్ పరిశీలించాలి?



**డోన్ ( ప్రజా జ్యోతి) జూన్ 29** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోదళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఇన్చూరా నాయకుడుకొమ్ము ప్రభాకర్ అధ్యక్షతన సోమవారం ఉదయం 11 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో అనేక చర్చిల ,పాస్టర్లు, ఎస్సీసంఘాల నాయకులు సమైక్య క్రైస్తవకమిటీ మెంబర్స్, క్రైస్తవ పెద్దలు అందరూ చర్చలో పాల్గొని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది, వారు మాట్లాడుతూ, దళితులు క్రిస్టియన్ మతంలో ఉన్నా కూడా ,ఎస్సీ హోదా అలాగే ఉండాలి, దీనిపైన న్యాయాధిపతులు, కోర్టుల దృష్టికి తీసుకెళ్లాలి, కోర్టు ఇచ్చిన తీర్పు వెనక్కి తీసుకోవాలి, లేనియెడలఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని, అంతేకాకుండా, గ్రామ గ్రామాన, టౌన్,ఉద్యమం జిల్లా వ్యాప్తంగా కూడా ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ,డోన్, మండలంఅధికారి ఆర్డీవోని కలిసి ప్రశ్నలతో కూడినవినతి పత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది,జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామని తెలిపారు ఈ సమావేశంలో డోన్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నారాయణ, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శిమోటా రాముడు, ఖ్ఙబఫ డోన్ మండలకార్యదర్శి ఎం పుల్లయ్య, లాయర్ రాముడు,సమైక్య క్రిస్టియన్ కమిటీహాల్ అధ్యక్షులు, కార్యదర్శులు, శ్యామ్, రాజశేఖర్, పాస్టర్ సామేలు, పాస్టర్ యేసుదాసు,డోన్ మండల చర్చి పాస్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొని ,నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు,

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట రైస్ మిల్ నారాయణరెడ్డి



**నందవరం జూన్ 29 (ప్రజాజ్యోతి ):**రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెదేపా మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలోఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు రైతు సేవా కేంద్రం నందు తెదేపా మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి టిడిపి గ్రామ అధ్యక్షులు ఎం ఎర్రన్న,గ్రామ టీడీపి నాయకులు అగ్రికల్చర్ అసిస్టెంట్ మేరి లతో కలిసి రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలుచేపట్టిందన్నారు. గతంలో ఎరువుల కొరత,అధిక ధరల సమస్యలు రైతులను ఇబ్బందులకు గురి చేశాయని ప్రస్తుతం ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో ఎరువుల సరఫరాను పటిష్టంగా నిర్వహిస్తోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, వ్యవసాయ రంగ అభివృద్ధే రాష్ట్రాభివృద్ధికి మూలమని భావించి రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,సాగునీటి సదుపాయాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని నాయకులు సూచించారు. రైతులు యూరియాను తగిన మోతాదులో వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి ఎం ప్రభుదాసు,టిడిపి నాయకులు జగన్నాథరెడ్డి, గంగవరం డబ్ల్యూయుఎ ప్రెసిడెంట్ బోయ ఎర్రం నాయుడు,నాయకులు చిన్న దావీదు,ఏసేపు,సురేష్,జి దుబ్బన్న, ఆంధ్రయ్య, బోయ ఉరుకుందు,బోయ బుడ్డ రంగన్న గొల్ల రవి,బోయ రవి,అయ్యన్న, ఆంజనేయులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనకాయలను రైతులు సద్వినియోగం చేసుకోండి

**మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండీ షఫినాయక్**



**లక్కిరెడ్డిపల్లి జూన్ 29 ప్రజా జ్యోతి** ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండీ షఫినాయక్ మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ పేర్కొన్నారు సోమవారం తిన్నేపాడు పంచాయతీలోని పర్వత రెడ్డి గారి పల్లెలో రైతులకు విత్తన కాయలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1900 క్వింటాళ్లు వేరుశెనగ విత్తన కాయలు మండలాలకు వచ్చాయని ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు వెలిగల్లు ప్రాజెక్టు కుడికాలకు నీరు అందించడం వలన ప్రతి బోరుబావిలో నీరు పుష్కలంగా ఉన్నాయని రైతులు పంటలు సాగు చేసుకోవచ్చన్నారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సింగల్ బి అధ్యక్షుడు లక్ష్మి రాజు ఓబులేసు పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం రూపుమాపడానికే పోలియోచుక్కలు:హరి ప్రసాద్ యాదవ్



**గుంతకల్లు జూన్ 29 (ప్రజా జ్యోతి):** ఆదివారం పట్టణం లోని 7,8,10,23 సచివాలయ లు వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి యస్. హరి ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మన పిల్లల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని, అంగవైక ల్యాన్ని రూపుమాపడానికే ప్రభుత్వం ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తోందని ప్రతి ఒక్కరూ 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అరుణ, డాక్టర్ గంగాధర్, వైద్య సిబ్బంది అయోషా. గౌరీ. అంజలీ.స్వరూప రాణి.శిరీష. తెరిసా.మాలశ్రీ. జానకి విజయలక్ష్మి. వెంకట లక్ష్మి. రెహానా తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనకాయలను రైతులు సద్వినియోగం చేసుకోండి

**మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండీ షఫినాయక్**



**లక్కిరెడ్డిపల్లి జూన్ 29 ప్రజా జ్యోతి** ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండీ షఫినాయక్ మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ పేర్కొన్నారు సోమవారం తిన్నేపాడు పంచాయతీలోని పర్వత రెడ్డి గారి పల్లెలో రైతులకు విత్తన కాయలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1900 క్వింటాళ్లు వేరుశెనగ విత్తన కాయలు మండలాలకు వచ్చాయని ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు వెలిగల్లు ప్రాజెక్టు కుడికాలకు నీరు అందించడం వలన ప్రతి బోరుబావిలో నీరు పుష్కలంగా ఉన్నాయని రైతులు పంటలు సాగు చేసుకోవచ్చన్నారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సింగల్ బి అధ్యక్షుడు లక్ష్మి రాజు ఓబులేసు పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బేతస్థ క్రిస్టియన్ అసెంబ్లీ 12వ వార్షికోత్సవ ఉజ్జీవ కూడిక



**గుంతకల్లు జూన్ 29 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం లోని సిద్దార్థనగర్ నందు సోమవారం బేతస్థ క్రిస్టియన్ బ్రద రన్ అసెంబ్లీ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్స వ ఉజ్జీవ కూడిక లు ఉదయం 10గం" నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాస్ట ర్ హిమబిందు క్రీస్తు ప్రేమను గూర్చి క్రైస్తవ సోదర, సోదరిమనులకు తెలియజేసారు. పాస్టర్ డేవిడ్, స్పీకర్ హిమ బిం దు (యుఎస్ఏ), వినోవ్ రావు, గాబ్రీయేలు, కృష్ణసాయి, సురే ష్, పీటర్, జోయెల్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు, మిద గుంతకల్లు 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో గుంతకల్లు వైకాపా నాయకులు ఫిర్యాదు




కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు అలియాస్ నానాజీ ఒక ప్రెస్ సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి దుర్భాషలాడుతూ, కించపరి చే విధంగా, అత్యంత అసభ్యకరంగా రెచ్చగొడుతూ మాట్లాడడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన " జగన్ గాడికి దమ్ముంటే నానాజి మిద పోటీ చేయమనండి" జగన్ని కాకినాడ రూరల్ లో పోటీ చేయమనండి. కడప జిల్లా వదిలి ఇక్కడికి వచ్చి పోటీ చేయమనండి తదితర వ్యాఖ్యలు చేయడమే కాక వ్యక్తిగతంగా అవమానపరిచే వాఖ్యలు కూడా చేయడం జరిగింది. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజం కానీ ఈ విధంగా మాట్లాడిన వ్యక్తిని శిక్షించా లని గుంతకల్లు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నందు సిఐ మనోహర్ కి గుంతకల్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఎం.డి.ఆర్ ఖలీల్, పి.రాము రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జింకల రామాంజనేయులు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి భావన్న వైయస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డ్యామ్ వలి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూర్ నిజామీ అనుబంధ సంఘాల నియోజకవర్గ అధ్యక్షులు రంగ నాయకులు, బాబురావు యాదవ్, తిక్క స్వామి, హాజీ, దశరథ, ప్రభాకర్ రెడ్డి, మనోహర్, ఆంథోనీ, రమేష్ టెంకాయల వెంకటేష్, జగదీశ్వర్ రెడ్డి, చింతలంపల్లి బుజ్జన్న, నగేష్ రామంజి, మస్తాన్, రియాజ్, అంజి, భాష, కూమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీరాంనగర్ కాలనీ సమస్యలపై కలెక్టర్ చొరవ

**క్షేత్రస్థాయిలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ పరిశీలన**



**ఎటపాక, జూన్ 29 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా ఎటపాక మండలం శ్రీరాంనగర్ కాలనీలో ఏళ్లుగా నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 22న జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌కు జనసేన నాయకులు వినతిపత్రం సమర్పించగా, దానిపై కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ భాను ప్రకాష్ తన సిబ్బందితో కలిసి శ్రీరాంనగర్ కాలనీలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. కాలనీలోని వీధులను సందర్శించి, అధ్వాన్నంగా ఉన్న డ్రైనేజీ పరిస్థితులను, తాగునీటి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేఈ భాను ప్రకాష్ మాట్లాడుతూ, కాలనీలో తాగునీటి కొరతను నివారించేందుకు త్వరలోనే నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడతామని, అలాగే మురుగునీరు సాఫీగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టించినందుకు జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రాపోలు కుమార్ స్వామి, పార్టీ నాయకులు గుంజ రాజు, నాయుడు, సంతోష్, కాలనీవాసులు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పామిడి మండలంలో ఆవాస్ ప్లస్ గ్రామ సభలు





**ప్రజా జ్యోతి.జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి మండల పరిధిలోని గజరంపల్లి మరియు నీలూరు గ్రామ పంచాయతీలలో సోమవారం ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ ఆవాస్ ప్లస్ 2024 సర్వే గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ాాజు మారు తి మాట్లాడుతూ, గత డిసెంబర్ నెలలో నిర్వహించిన ఆవాస్ ప్లస్ సర్వేలో గృహరహిత కు టుంబాలు మరియు కచ్చా గృహాలలో నివసిస్తున్న అర్హులైన కుటుంబాలను గుర్తించామని తెలి పారు. ఇప్పటికే పక్కా గృహం కలిగి ఉన్నవారు లేదా గతంలో పథకం కింద లబ్ధి పొందిన వారి పేర్లను జాబితా నుండి తొలగిస్తున్నామని స్పష్టం చేశారు.గ్రామ సభల్లో ఆమోదం పొందిన లబ్ధిదారుల తుది జాబితాను మండల స్థాయి కమిటీకి పంపనున్నట్లు ఆయన వెల్లడించారు.

**అర్హుల వివరాలు:**

గజరంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 48 దరఖాస్తులకు గాను 42 మంది అర్హులుగా ఖరారయ్యారు. నీలూరు గ్రామ పంచాయతీ పరిధిలో 20 దరఖాస్తులకు గాను 16 మంది అర్హులుగా ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గృహ నిర్మాణ శాఖ ాాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ప్రజాప్రతినిధులు మూసలిరెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మారుతి ప్రసాద్, సంజీవ రెడ్డి, హరీష్, రంజిత్, దేవేంద్ర, రాజకుళ్ళై తదితరులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నీట్ జేఈఈ లీకులపై భగ్గుమన్న ఏఐఎస్ఏ

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి, ఎన్‌టీఏను రద్దు చేయాలి: ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 (ప్రజాజ్యోతి)**ఈరోజు మనం కేవలం ఒక విద్యార్థి సమస్య గురించి మాట్లాడటం లేదు. దేశ భవిష్యత్తు గురించి, కోట్లాది మంది విద్యార్థుల ఆశలు, ఆకాంక్షల గురించి మాట్లాడుతున్నాం అని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. నీట్, జేఈఈ, నెట్, సీయూఈటీ వంటి జాతీయ స్థాయి పరీక్షలు లక్షలాది మంది విద్యార్థుల జీవితాలను నిర్ణయిస్తాయి. అలాంటి పరీక్షల్లో పదే పదే ప్రశ్నాపత్రాల లీకులు జరగడం, పరీక్షల నిర్వహణలో తీవ్రమైన అవ్యవస్థ నెలకొనడం, అవినీతి పెరగడం అత్యంత దురదృష్టకరం అని ఏఐఎస్ఏ నేతలు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి బి. అనిల్ మాట్లాడుతూ వేలాది రూపాయలు ఖర్చు చేసి, సంవత్సరాల పాటు కష్టపడి చదివిన విద్యార్థుల శ్రమను ఒక పేపర్ లీక్ క్షణాల్లో నాశనం చేస్తోందని విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని కొందరు తీవ్ర నిరాశకు లోనవుతున్నారని ఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదని విద్యార్థుల భవిష్యత్తుపై జరుగుతున్న అన్యాయమన్నారు. ఈ పరిస్థితికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) వహించాలి అని ఆయన డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఇకపై సహించబోమని ఈ వేదిక ద్వారా హెచ్చరిస్తున్నాం అని అనిల్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజనులు రోడ్లపైకి వస్తున్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ నుంచి లక్నో వరకు, ప్రతి రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాలు ఉధృతమవుతున్నాయి. ఈ ఉద్యమం ఒక్క సంస్థది కాదు. ఇది ప్రతి విద్యార్థి హక్కుల కోసం జరుగుతున్న ప్రజాస్వామ్య పోరాటం. ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతి విద్యార్థి ముందుకు రావాలని ప్రశ్నాపత్రాల లీకులు ఆగే వరకు, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు, ఎన్‌టీఏను రద్దు చేసే వరకు మా పోరాటం ఆగదు అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ నాయకులు చంద్రశేఖర్, కార్తీక్ తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# బనవాసిలో జిల్లా స్థాయిలో ఘనంగా ఏరువాక కార్యక్రమం





**- జిల్లా సంయుక్త కలెక్టర్ నూరుల్ కౌమార్**

**ఎమ్మిగనూరు జూన్ 29 (ప్రజాజ్యోతి ):** మండలంలోని బనవాసి గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి పి.ఎల్. వరలక్ష్మి అధ్యక్షతన జిల్లా స్థాయిలో ఏరువాక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంయుక్త కలెక్టర్ నూరుల్ కౌమార్, కర్నూలు ఎమ్మెల్సీ బి.టి. నాయుడు, ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి, ఏమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాఘవేంద్ర చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభంలో అతిథులు భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రైతులు సమృద్ధిగా పంటలు పండాలని, జిల్లాలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థనలు చేశారు. అనంతరం సంప్రదాయ పద్ధతిలో పొలాన్ని నాగలితో దున్ని నవధాన్యాలను విత్తి ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం ముఖ్య అతిథులు ఎల్-నినో పరిస్థితులను ఎదుర్కొనే సాగు విధానాలపై కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), బనవాసి రూపొందించిన ప్రత్యేక సమాచార పుస్తకాన్ని (ఎల్ నీనో బూక్లెట్) ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లాలో ఎల్-నినో పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు రైతులు అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలు, తేమ సంరక్షణ చర్యలు, అంతర పంటల సాగు, తక్కువ వ్యవధి పంటల ఎంపిక, సమతుల్య ఎరువుల వినియోగం, వర్షాభావ పరిస్థితులకు అనుగుణమైన పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.వ్యవసాయ రంగంలో వినూత్న పద్ధతులను అవలంబించి ఆదర్శంగా నిలిచిన ఐదుగురు ప్రగతిశీల రైతులను ముఖ్య అతిథులు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు.అనంతరం నిర్వహించిన రైతు అవగాహన సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు ాూ×మీ యాప్ వినియోగం, ఎరువుల పంపిణీ విధానం, పంటల నమోదు, శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించగా, ఉద్యానవన శాఖ అధికారులు ఉద్యాన పంటల ప్రోత్సాహక పథకాలు, పశుసంవర్ధక శాఖ అధికారులు పశువుల ఆరోగ్య సంరక్షణ, టీకాల కార్యక్రమాలు మరియు ప్రభుత్వ పథకాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ(ఆర్) ఏమ్మిగనూరు, ఏడీఏ(ఆర్) ఆదోని,ఏమ్మిగనూరు మరియు ఆదోని మండల వ్యవసాయ అధికారులు ఉద్యానవన శాఖ అధికారి, పశు సంవర్ధక శాఖ అధికారి, కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) బనవాసి శాస్త్రవేత్తలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ నూరుల్ కౌమార్, ఎమ్మెల్సీ బి.టి. నాయుడు, ఎమ్మెల్యే డా. పార్థసారథి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని, ఎల్-నినో పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు విధానాలను అవలంబించి, వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సాంకేతిక సూచనలను పాటించడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు.

# లైసెన్స్ రద్దయినా.. పేరు మార్చి మళ్లీ వ్యాపారమా..? హరి మెడికల్స్‌పై పెరుగుతున్న అనుమానాలు..

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణంలో గతంలో నిబంధనల ఉల్లంఘనల కారణంగా బాలాజీ మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్స్ లైసెన్స్ రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం అదే వ్యాపారాన్ని నిర్వహించిన వ్యక్తులే "హరి మెడికల్స్" పేరుతో మరో మెడికల్ షాపును నిర్వహిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి.బాలాజీ మెడికల్ లైసెన్స్ రద్దు అయిన తర్వాత ఆ వ్యాపారం పూర్తిగా నిలిచిపో యిందా? లేక పేరు మాత్రమే మారి కొనసాగుతోందా? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.కొత్త మెడికల్ షాపు లైసెన్స్ ఎవరి పేరుపై ఉంది? వాస్తవ నిర్వహణ ఎవరి చేతిలో ఉంది? లైసెన్స్ హోల్డర్ స్వయంగా షాపును నిర్వహిస్తున్నారా? లేక మరెవరైనా నిర్వహిస్తున్నారా? అనే అంశాలపై సంబంధిత డ్రగ్స్ కంట్రోల్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.గతంలో నిబంధనల ఉల్లంఘనల కారణంగా లైసెన్స్ రద్దు చేసిన షాపుతో సంబంధం ఉన్న వ్యక్తులే ప్రస్తుతం మరో పేరుతో మెడికల్ షాపు నిర్వహిస్తున్నట్లు తేలితే, అది డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం నిబంధనలకు అనుగుణమేనా? ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. మరో వైపు, ఈ వ్యవహారానికి సంబంధించి "డబ్బు ఉంటే ఏదైనా చేయొచ్చు" అంటూ యాజమాన్యం ధీమాగా వ్యవహరిస్తోందనే ప్రచారం స్థానికంగా జరుగుతోంది. ఈ ప్రచారంలో ఎంతవరకు వాస్తవం ఉందో సంబంధిత అధికారులు సమగ్ర విచారణ ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది.ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖలు ఇప్పటివరకు అధికారికంగా స్పందించకపోవడం కూడా పలు






అనుమానాలకు తావిస్తోంది. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన మెడికల్ వ్యాపారంలో ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా పారదర్శకంగా విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించడం సంబంధిత శాఖల బాధ్యత అని స్థానికులు కోరుతున్నారు.ప్రజల్లో వ్యక్తమవుతున్న ప్రధాన అనుమానం ఏమిటంటే... ప్రజలకు హానికరమైన మందుల విక్రయం వంటి ఆరోపణల నేపథ్యంలో గతంలో లైసెన్స్ రద్దయిన మెడికల్ షాపుతో సంబంధం ఉన్న వ్యక్తులకే మరో పేరుతో తిరిగి లైసెన్స్ మంజూరైందా? ఒకవేళ అలాంటి పరిస్థితి ఉంటే, ఆ లైసెన్స్ ఏ ప్రాతిపదికన జారీ అయింది? అనే అంశాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతం ప్రజలు అడుగుతున్న ప్రశ్న ఒక్కటే... "పేరు మాత్రమే మారిందా...? లేక నిర్వహణ కూడా పూర్తిగా మారిందా...? 'డబ్బు ఉంటే ఏదైనా చేయొచ్చు' అనే ప్రచారంలో నిజమెంత...?"ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది సంబంధిత డ్రగ్స్ కంట్రోల్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాత్రమే.

**గమనిక:** "ప్రజలకు హానికరమైన మందులు అమ్మారు" లేదా "అదే వ్యక్తికి లైసెన్స్ ఇచ్చారు" అనే విషయాలు అధికారిక రికార్డులు లేదా నిర్ధారిత ఆధారాలతో స్థిరపడినప్పుడే వాటిని వాస్తవాలుగా రాయడం మంచిది. లేకపోతే "ఆరోపణలు", "అనుమానాలు", "ఒకవేళ తేలితే" వంటి పదాలతో రాయడం చట్టపరంగా సురక్షితం.

## పుత్రశోకంలో ఉన్న గిరిజన కుటుంబానికి మాతృభూమి సేవా సంఘం డైరెక్టర్ ఇప్పలవలస గోపాలరావుపరామర్శ.

నిత్యవసర సరుకుల పంపిణీ,పిల్లల విద్యకుభరోసా.



**అనంతగిరి మండలం. జూన్ 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా .అనంతగిరి మండలం.కొండిబ పంచాయతీ.సాడ గ్రామంలో విషాద ఛాయలు చిలకలగడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న కొర్ర సింహాద్రి, రంభ దంపతుల ద్వితీయ కుమారుడు కొర్ర సంజు (13). అనారోగ్యంతో ఎస్.కోట కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో తల్లిదండ్రుల కడుపుకోత వర్ణనాతీతంగా మారింది. చేతికి అందివస్తాడనుకున్న కొడుకు అనంత లోకాలకు వెళ్లడంతో పేద గిరిజన కుటుంబం గుండె అలిసేలా రోదిస్తోంది.విషయం తెలుసుకున్న సామాజిక సేవా సంస్థ 'మాతృభూమి సేవ సంఘం' స్పందించింది. సంస్థ డైరెక్టర్ ఇప్పలవలస గోపాలరావు, అల్లూరి జిల్లా అధ్యక్షులు కరకవలస నగేష్‌లతో కూడిన బృందం బాధితుని స్వగ్రామనిసందర్శించింది. పుత్రశోకంలో మునిగిఉన్న తల్లిదండ్రులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆపత్కాల పరిస్థితుల్లో ఉన్న కుటుంబానికి మానవతా దృక్పథంతో నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా మాతృభూమి సేవ సంఘం ప్రతినిది మాట్లాడుతూ సంజు మరణం అత్యంత బాధాకరమన్నారు. మిగిలిన ఇద్దరూపిల్లల చదువుల నిమిత్తం తమ వంతు సహాయం ఉంటుందని మాతృభూమి సేవా సంస్థ కుటుంబానికి భరోసా ఇచ్చారు. మాతృభూమి సేవ సంఘం సేవలను స్థానికులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలుగుజ్జెల మధుసూదన్, రామ్మూర్తి, త్రినాథ్, సాడ టి.డి.పి గ్రామ కమిటీ అధ్యక్షులు చిరంజీవి, మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించారు.

## ఆదర్శ గ్రామాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే శిరీష భాస్కర్‌కు టీడీపీ నేత కణితి మధు వినతి**




**ఎటపాక, జూన్ 29 (ప్రజా జ్యోతి):** ఎటపాక మండలం లోని ఆదర్శ గ్రామపంచాయతీ పథకం, ఆది కర్మయోగి పథకం కింద ఎంపికైన గ్రామాల్లో అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి వేగవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు రంపచోడవరం లోని ఎమ్మెల్యే కార్యాలయం లో ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కణితి మధు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఆదర్శ గ్రామపంచాయతీ, ఆది కర్మయోగి పథకాల కింద గుర్తించిన గ్రామాల్లో అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి ఆదర్శ గ్రామపంచాయతీ, ఆది కర్మయోగి పథకాల కింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేతంచర్లలో సాధారణ కౌన్సిల్ సమావేశం





**బేతంచెర్ల: జూన్ 29,(ప్రజా జ్యోతి)**బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయంలో అధ్యక్షుడు సి.హెచ్. చలం రెడ్డి అధ్యక్షతన, కమిషనర్ డి. హరిప్రసాద్ సమక్షంలో సోమవారం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.సమావేశంలో నగర పంచాయతీ పరిధిలోని వివిధ వార్డుల ప్రజా సమస్యలపై కౌన్సిలర్లు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ వంటి సమస్యలను ప్రస్తావించారు.ఈ సందర్భంగా కమిషనర్ డి. హరిప్రసాద్ మాట్లాడుతూ, అన్ని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నగర పంచాయతీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు, ఆంజనేయులు రాంగోపాల్ కో-ఆప్షన్ ఎల్లయ్య సభ్యులు, నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఏ.టి డబ్ల్యూ ను మర్యాదపూర్వకంగా ఏ.టి.డబ్ల్యూ ఓకార్యాలయంలో కలిసిన అనంతగిరి మండల విలేకరుల సంఘం ప్రతినిధులు శంకర్రావు. త్రినాధ్. భీమన్న. రామ్మూర్తి.



**అనంతగిరి మండలం. జూన్ 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలానికినూతనంగా ఏ. టి.డబ్ల్యూ ఓ గా నియమించబడి సోమవారం బాధ్యతలు స్వీకరించిన కే. శాంతిని అనంతగిరి మండల విలేకరుల సంఘం ప్రతినిధులు వి. శంకర్రావు ప్రజా జ్యోతి దినపత్రిక. జీ.త్రినాథ్ ప్రజా గర్జన. పి భీమన్న విశాఖ సమాచారం. జి రామ్మూర్తి ప్రభ దినపత్రిక తదితరులు సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## కౌతాళం జడ్పీ హైస్కూల్ విద్యార్థినులకు రిబ్బన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్లూరి వెంకటపతి రాజు

**కౌతాళం జూన్ 29 ప్రజాజ్యోతి** సోమవారం రోజున కౌతాళం జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థినులకు రిబ్బన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు.దాదాపు 600 మంది విద్యార్థినులకు రిబ్బన్ల పంపిణీ చేసిన అల్లూరి వెంకటపతి రాజు మరియు టిడిపి నాయకులు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు మరియు విద్యార్థులు క్రమశిక్షణ విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు మరియు వంట సిబ్బందికి భోజన నాణ్యత మరింత మెరుగుపడాలని అప్పుడే విద్యార్థులు పౌష్టికంగా ఉండి చదువులపై శ్రద్ధ వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్,కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజానందు, తెలుగు యువత నాయకులు గొట్టయ్య, లింగేష్,అమ్ముమలి, 108 ఈరన్న,సి ఆర్ పి రామాంజి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సిబ్బంది కొరత




**బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి జూన్ 29** మండల కేంద్రం లోని వున్నటువంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సిబ్బంది కొరతతో ఖాతాదారులు అవస్థలు పడుతున్నారు. ఈ బ్యాంకులో ముందుగా పనిచేస్తున్నటువంటి ఇద్దరు కర్ల్కులు పదోన్నతి పొంది మరొక చోటుకు వెళ్లిపోయారు. ఒక పీల్డ్ ఆఫీసర్ బదిలీ అయ్యారు. ఖాతాదారులు ఎక్కువగా వున్నందు వలన సిబ్బంది తక్కువగా ఉండడం వలన బంగారు తనఖా పెట్టి వ్యవసాయ పనులకు రుణం తీసుకొనే వాళ్లకు, వ్యవసాయ పాసుపుస్తకశీ పెట్టి తనఖా పెట్టి రుణం తీసుకోవాలన్న బ్యాంక్ లో పనులు కాక చంటి పిల్లలను తీసుకువచ్చే మహిళలకు గంటల గంటలు తరబడి ఆలస్యం అవుతుండడంతో ఖాతాదారులు ఒక పని మీద వస్తే ఆ పని కాకపోవడంతో ఖాతాదారులు బ్యాంక్ యాజమాన్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇక నైనా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజ్మెంట్ చొరవ చూపి బ్రహ్మంగారిమఠం బ్రాంచ్ కు త్వరగా సిబ్బందిని పంపించి ఖాతాదారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నారు.

## కలెక్టర్ గ్రీవెన్స్ లో డి ఆర్ ఓ కు విద్యుత్ ఉద్యోగుల వినతి



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ జూన్ 29 (ప్రజాజ్యోతి)**విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు, రాష్ట్ర కమిటీ దశల వారీ ఆందోళనలో భాగంగా ఈరోజు స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మరియు సెక్రటరీ సుదర్శన్ రెడ్డి, సుబ్బి రెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు కామనురు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో కడప జిల్లా, కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ లో డి ఆర్ ఓ కు వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా కరువు భత్యం బకాయిలు, 2024 వేతన సవరణ, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగులర్ చేయాలనీ, అలాగే అన్ని స్థాయిలలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని వారు కోరారు. సమస్యలు పరిష్కారం కాకుంటే, ప్రకటించిన ఆందోళనా కార్యక్రమాలు యధాతథంగా కొనసాగిస్తామని ముఖ్యంగా చలో తిరుపతి లో బాగంగా ధర్నా కార్యక్రమం ఈ నెల 15 వ తేదిన ఎస్పీ డిసిల్ కార్పోరేట్ ఆఫీస్ వద్ద నిర్వహిస్తున్నామని, అలాగే ఆగస్టులో చలో విజయవాడ ఆందోళన కార్యక్రమము నకు పెద్ద ఎత్తున ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు సిద్ధంగా వున్నారని, యాజమాన్యం మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్కోమ్ అద్యక్షుడు ఎన్. శివ శంకర్ జిల్లా అధ్యక్షుడు నాగ సుబ్బయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయబ్ రసూల్, డివిజన్ నాయకులు, లెనిన్ బాబు, గోపీనాథ్ చార్యులు, కాంట్రాక్టు ఉద్యోగుల నాయకులు, శ్రీనివాసులు, జయచంద్ర రెడ్డి, నూర్ భాషా మల్లికార్జున, గంగయ్య, జయచంద్రారెడ్డి రాజశేఖర్ తదితర నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పౌర్ణిమ సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, శ్రీచక్ర పూజలు ఘనంగా జరిగాయి







**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులు, పూజ్య శ్రీ బాల స్వామీజీ వారి అనుగ్రహంతో పామిడిలోని శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం ఆశ్రమం)లిలో జ్యేష్ఠ పౌర్ణిమ సందర్భంగా సోమవారం విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఉదయం ఆలయ ప్రధాన మూర్తులకు అభిషేకాలు, నిత్య పూజలు నిర్వహించిన అనంతరం విశేష శ్రీచక్ర అభిషేక పూజలు, అర్చనలు జరిపారు. అనంతరం శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు. మహామంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం మరియు అన్నదాన కార్యక్రమములకు ప్రధాన సేవాకర్తలుగా పామిడి వాస్తవ్యులు శ్రీ బెనక రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి. సుభద్ర గార్ల కుటుంబ సభ్యులు, అలాగే శ్రీ జవళకర్ స్వామినాథరావు కుమారుడు శ్రీ జె. దేవానంద్ రావు, ధర్మపత్ని శ్రీమతి జె. శశికళ గార్ల కుటుంబ సభ్యులు సేవలను సమర్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి, శ్రీ అనఘా దత్తాత్రేయ స్వామి వారి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ గురు దత్త సేవా సమితి కార్యవర్గ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## రాయలసీమ ప్రాజెక్టుల పరిరక్షణ కమిటీలో కోఆర్డినేటర్ గా శిబ్యాల విజయభాస్కర్ నియామకం



**రాయచోటి జూన్ 29 ప్రజా జ్యోతి** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ రాయల సీమ ప్రాజెక్టుల సాధన కోసం ఏర్పాటు చేసిన అన్నమయ్య జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యునిగా రాయచోటి పట్టణానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసి సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ కి రాయలసీమ ఎత్తిపోతల పథకం గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన రాస్కో ఫోర్ట్ కమిటీ కోఆర్డినేటర్‌గా నియతులయ్యారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలను అప్పగించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పార్లమెంట్ సభ్యులు పి.వి మిథున్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రాయలసీమకు సాగునీటి హక్కులు,లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల సాధన,పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి,ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో పూర్తిస్థాయిలో భాగస్వామ్యం అవుతానని తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో, నిజాయితీతో నిర్వహించి రాయలసీమ ప్రయోజనాల సాధనకు కృషి చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలో తిరగడానికి శక్తి గురించి పనిచేస్తానని స్పష్టం చేశారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాయలసీమ అభివృద్ధి కోసం పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిస్తానని సిబ్యాల విజయభాస్కర్ ఆయన స్పష్టం చేశారు.తనకు సహా, సహకారాలు అందిస్తున్న పార్టీ నాయకులు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

## విద్యార్థులను ప్రతిభను గుర్తించి విద్యకు చేయూత... బి.లక్ష్మీరెడ్డి





**కౌతాళం జూన్ 29 ప్రజా జ్యోతి** బదినేహాల్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (తెలుగు మాధ్యమం) విద్యార్థుల ప్రతిభను గుర్తించి,వారి విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న గ్రామస్థులు బి.లక్ష్మీరెడ్డికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.విద్యార్థుల అభ్యాసం మరింత మెరుగుపడేలా మా పాఠశాలకు ఒక స్పీకర్‌ను బహూకరించడంతో పాటు,తరగతి గది పైకప్పులో ఉన్న చిన్నపాటి మరమ్మతులను కూడా స్వచ్ఛందంగా చేయించి తమ విద్యాభిమానాన్ని చాటుకున్నారు.ఈ ఉదార సహకారానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయినులు కుసుమాంజలి, పరమేశ్వరి బాయి, ఉపాధ్యాయులు మౌర్య సాయి కుమార్, నాసారమ్మ, వరస్వామి మరియు పాఠశాల విద్యార్థులు తరఫున బి. లక్ష్మీరెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.మీరు మా పాఠశాలపై ఉంచిన ఈ నమ్మకానికి తగినట్లుగా,మా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి,వారిని క్రమశిక్షణ,విలువలు కలిగిన ఉత్తమ భావి పౌరులుగా తీర్చిదిద్దేందుకు మేము ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాము."విద్యకు మీలాంటి దాతల సహకారం ఎంతో విలువైనది.మీ సేవాభావం మరెందరికో స్ఫూర్తిదాయకం. మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు. అని తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ,ఎమ్మెల్యే కూన రవికుమార్**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పేదలకు కష్టకాలంలో ఆరోగ్య అవసరాలకు ఆర్థిక ఆసరగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం కింతలి గ్రామానికి చెందిన పైడి పెద్ద జనార్ధన రావు కు సోమవారం నాడు రూ.21,000 సీఎం రిలీఫ్ ఫండ్ ను స్వయంగా రవికుమారు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆమదాలవలస నియోజకవర్గంలో తన హయంలో ఎంతో మంది కష్టాల్లో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయడం జరిగిందన్నారు. అటు సంక్షేమం ఇటు అభివృద్ధి సమపాళ్లలో అందించడం ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కింతలి గ్రామ ఎంపిటిసి కూటికుప్పల హనుమంతు రావు మాజీ సర్పంచ్ ధవళ గణపతి రావు లోకనాథం పైడి అరుణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను గృహనిర్బంధం చేసిన వారిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలి

**తల్లి ఆవుల శిరీష**



**అన్నమయ్య జిల్లా జూన్ 29 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కలకడ మండలానికి చెందిన నా 12 ఏళ్ల కుమార్తె ను జూన్ నెల 13వ తేదీన నేను పని నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో మా అత్త శారదమ్మ, మామ ఫీరయ్య అక్రమంగా గృహనిర్బంధంలో ఉంచారు. ఈ ఘటనతో నా కుమార్తె తీవ్ర భయాందోళనలకు, మానసిక వేదనకు గురైందని నా కుమార్తెను గృహ నిర్బంధం చేసిన వారిపై పోలీసులు తక్షణమే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని తల్లి శిరీష డిమాండ్ చేశారు.సోమవారం తల్లి శిరీష తో వారి కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతున్న విషయం పై న్యాయం చేయాలని కోరుతూ ఈ విషయంపై జూన్ 13వ తేదీన కలకడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటి వరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మైనర్ బాలిక భద్రత, హక్కులకు సంబంధించిన అత్యంత సున్నితమైన అంశాన్ని కూడా పోలీసులు నిర్లక్ష్యం చేయడం బాధాకరం.ఈ ఘటనను కేవలం కుటుంబ వివాదంగా కాకుండా, మైనర్ బాలిక హక్కులు, భద్రత, సంక్షేమానికి సంబంధించిన అంశంగా పరిగణించి నిష్పాక్షికంగా పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరామని తెలిపారు.అలాగే ఈ వ్యవహారంలో పోలీసుల నిర్లక్ష్యంపై విచారణ జరిపించి, నాకు మరియు నా కుమార్తెకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు

## 60 కుటుంబాలు టిడిపిలో చేరిక.



**ముత్తుకూరు, జూన్ 29( ప్రజా జ్యోతి)** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో ముత్తుకూరు మండల కేంద్రంలోని సివిఆర్ మధురానగర్ కు చెందిన మత్స్యకారులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం ఎమ్మెల్యే నివాసం నందు జరిగిన కార్యక్రమానికి సర్వేపల్లి నియోజకవర్గ సం పార్టీ మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షుడు అక్కయ్య గారి ఏడుకొండలు ఈ నేతృత్వం వహించినారు. 60 కుటుంబాలు పార్టీలో చేరినట్టు ఎమ్మెల్యే తెలిపారు. కొత్తగా నియామకం అయిన గ్రామ కాపులు కే తిరుపతి, ఆవుల శీను, మేకల మునిరాజా ఆధ్వర్యంలో ఈ కుటుంబాలు పార్టీ కండువా కప్పుకున్నాయి. మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జునయాదవ్ , పార్టీ నాయకులు రామ్ ప్రదీప్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి ,శ్రీనివాసులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమి పారువేటలో పులిమర్రి స్వామి ఎద్దులకు ప్రథమ స్థానం



**హోళగుంద, జూన్ 29, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రంలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన సాంప్రదాయ ఎద్దుల పారువేట పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి. స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలోని ఊరువాకిలి వద్ద నిర్వహించిన ఈ పోటీలలో, వైకాపా మండల కార్యవర్గ సభ్యుడు పులిమర్రి స్వామికి చెందిన ఎద్దులు అద్భుత ప్రదర్శన కనబరిచి విజయాన్ని కైవసం చేసుకున్నాయి.

**ఘనంగా ఊరేగింపు -- ప్రత్యేక పూజలు**

పారువేట పోటీలలో ప్రథమ స్థానం సాధించి విజయం వరించిన ఎద్దులకు, వాటి యజమాని పులిమర్రి స్వామితో పాటు వైకాపా నాయకులు సిద్దయ్య, లక్ష్మన్న, వెంకటేష్ యాదవ్ లు కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎద్దులను రంగురంగుల పూలహారాలతో అలంకరించి, మేళతాళాలు, తప్పెట్ల వాయిద్యాల మధ్య, డప్పు చప్పుళ్లతో గ్రామంలోని పురవీధుల్లో అత్యంత వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించి, స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, వైకాపా నాయకులు, యువకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

# ప్రజాజ్యోతి న్యూస్ సాలూరు

# సాలూరులో ఫైర్ సేఫ్టీపై తీవ్ర నిర్లక్ష్యం



పట్టణంలో ఓకే ఒక్కపాఠశాలకు అనుమతులు?ఉపశీర్షిక: మిగతా పాఠశాలలు, ఆసుపత్రులు, ఫంక్షన్ హాల్స్, హోటళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు చెల్లుబాటు అయ్యే ఫైర్ అనుమతులు లేవని స్టేషన్ ఫైర్ అధికారి వెల్లడిసాలూరు,ఫీచర్స్ ఇండియా సాలూరు ఫైర్ స్టేషన్ పరిధిలో అగ్నిమాపక భద్రతా నిబంధనల అమలుపై ఆందోళన కలిగించే విషయాలు వెలుగులోకి వచ్చాయి.స్టేషన్ ఫైర్ అధికారిని విలేకరులు కలిసి, ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎన్ని ఫైర్ సేఫ్టీ తనిఖీలు నిర్వహించారు? తనిఖీ చేసిన సంస్థల వివరాలు ఏమిటి? ప్రస్తుతం చెల్లుబాటు అయ్యే ఫైర్ ఎన్ఓసీ కలిగిన సంస్థల జాబితా ఇవ్వాలని కోరగా, పరిధిలో కేవలం మూడు పాఠశాలలకు మాత్రమే చెల్లుబాటు అయ్యే ఫైర్ ఎన్ఓసీ ఉందని ఆయన తెలిపారు.అధికారి తెలిపిన వివరాల ప్రకారం మిగిలిన పాఠశాలలు, ఆసుపత్రులు, ఫంక్షన్ హాల్స్, హోటళు షాపింగ్ కాంప్లెక్స్‌లు తదితర సంస్థలకు ఫైర్ ఎన్ఓసీ లేదని పేర్కొన్నారు.అయితే, ఫైర్ ఎన్ఓసీ లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించగా, తమకు నోటీసులు జారీ చేసే వరకు మాత్రమే అధికారాలు ఉన్నాయని, తదుపరి చర్యలు జిల్లా మరియు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ఉంటాయని అధికారి సమాధానమిచ్చినట్లు తెలిసింది.సాలూరులో బాధ్యతలు చేపట్టి సుమారు 2సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు పాఠశాలల పై వారు తీసుకున్న చర్యలు శున్యం.ఈ సమాధానం స్థానిక ప్రజల్లో అనేక సందేహాలకు దారితీస్తోంది. అగ్నిప్రమాదం సంభవించే అవకాశం ఉన్న ప్రజా రద్దీ ప్రాంతాల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలు కాకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఓ సినిమా హాలు వద్ద సార్ట్ షర్క్యూట్ అయి పలువురు ప్రాణాలు

# సైబర్ నేరాలు, గంజాయి, బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలి

### శ్రీరాంనగర్ కాలనీలో ఎటపాక పోలీసుల అవగాహన సదస్సు

### గుర్తుతెలియని లింకులు, ఓటీపీలు షేర్ చేయవద్దు: సీఐ వి. కృష్ణ

### మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని పిలుపు



**ఎటపాక, జూన్ 29 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా ఎటపాక మండలం శ్రీరాంనగర్ కాలనీలో సోమవారం సాయంత్రం ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. కృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్ జి. అప్పలరాజు ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి వినియోగం వల్ల ఆరోగ్యం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం ఉంటుందని వివరించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కోరారు. అలాగే బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో కాలనీవాసులు, యువత, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఐపార్సపల్లిలో ఓటరు సమగ్ర సర్వేపై ప్రత్యేక అవగాహన..



**కంబదూరు 29:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్** కంబదూరు మండల పరిధిలోని కొత్త ఐపార్సపల్లి గ్రామం లో (ఎస్ ఐ ఆర్) పై సోమవారం ఇంటింటికి సర్వే కార్యక్రమం నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించారు. సర్వేలో ఓటర్లు సహకరించాలని, నిర్లక్ష్యం వహించిన ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని టిడిపి యువ నాయకుడు ఐపార్సపల్లి బిల్లే ప్రభాకర్, పేర్కొన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఆదేశాల మేరకు గ్రామంలో ప్రజలకు ఓటరు సమగ్ర సర్వేపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వా మ్య విధానములో పాలకులను ప్రజలే ఎన్నుకోవాలని లక్ష్యంతో రాజ్యాంగ బద్ధంగా దేశ పౌరులకు ఓటు హక్కు కల్పించడం జరిగిందని ప్రతి ఓటరు తాము మెచ్చిన నాయకున్ని పాలకునిగా ఎన్నుకునే అవకాశం కల్పించే విలువైన తమ ఓటు హక్కు కోల్పోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశామన్నారు. సర్వే అధికారులకు అందించాల్సిన వివరాల గురించి ఓటర్లకు విరివిగా తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది అశోక్, సునీల్ నాయక్, ముత్యాలు, నరేంద్ర, నరసింహ మూర్తి, ప్రవీణ్ కుమార్, నీరు గంటి గోపాల్, మజ్జిగ శివన్న , తదితరులు పాల్గొన్నారు.

భీం పంచాయితీ నాలుగు గ్రామాల 200.మంది వైసీపీ కార్యకర్తలు అరకు ఇంచార్జ్ దొర. అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు తేజోవతి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరిక. తండోపతండాలుగా వైసిపి కార్యకర్తలు తెలుగు పోలుదేశం పార్టీలో చేరడంతో భీం పోలు పంచాయతీ ఖాళీ. అనంతగిరి మండలం. జూన్ 29. ప్రజాజ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బింపోలు పంచాయితీ చిమిడిపల్లి. సరియాపల్లి. రామచంద్ర పురం తరమనవలస గ్రామాలకు చెందిన మూతిబోయిన సన్యాసి. గరవల సీతయ్య. జెన్ని సీతయ్య. జన్ని సోమయ్య. గదిగుంట నాగరాజు. మిరియాల గంగులు. మిరియాల రామయ్య. జె.సన్యాసి గుద్దెల రామయ్య. జన్ని పెంటయ్య. జన్ని రామయ్య. జన్ని సోమేశ్వరరావు. కోర్ర అబ్రహం. గరవల కన్నయ్య. సారాసద్దు. సౌమ్యల సన్యాసిరావు. దొనక్క నగేష్. దోనక లచ్చన్న. మద్దె సన్యాసిరావు. పంచాల సింహాచలం. మిరియాల రమణ. జన్ని ప్రసాద్. జన్ని అనిల్. మొదలగు 200.మంది వైసిపి పార్టీ కార్యకర్తలు ఆదివారం నాడు భీమ్ పోలుగ్రామంలో జరిగిన క్రికెట్ టోర్న టోర్నమెంట్ కార్యక్రమం అనంతరం అరకు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ దొర. అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు తేజోవతి. భీంపూలు పంచాయతీ మాజీ సర్పంచ్ బిమలమ్మ. తెలుగుదేశం పార్టీ నాయకులు ఈశ్వరరావు మాదలకన్నయ్య మాదల సింహాద్రి. తదితరుల ఆధ్వర్యంలో వై.సి.పి పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోగా దొర.తేజవతి గౌరవప్రదంగా ఆహ్వానించి తెలుగుదేశం పార్టీ కండువాలు వేశారని భీమ్ పూలు పం




చాయతీ మాజీ సర్పంచ్ వి బిమలమ్మ. పార్టీ నాయకుడు ఈశ్వరరావు సోమవారం నాడు అనంతగిరి లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపారు. ఈ సందర్భంగా బిమలమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు తలకు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు. అరకు ఇంచార్జ్ దొర నాయకత్వ లక్షణాలు నచ్చి పార్టీలకు చేరాలని ఆమె అన్నారు భీం పోలు పంచాయతీలో వైసిపి పార్టీ ఖాళీ అయిందని కనుచూపు మేర నాయకులు లేరని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురుతుందని స్పష్టం చేశారు.

## ఏరువాక పౌర్ణమి రైతుకు దేవుడు ఇచ్చినవరం లాంటిది

**ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగమల్ల రంగారెడ్డి.**





**రాయచోటి జూన్ 29 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం, సంబేపల్లె మండలం, దుద్యాల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా మడకకట్టి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ రైతులను ఒకచోట చేర్చి ఏరువాక పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు రైతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి, రాయచోటి ఏరియా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి రైతే వెన్నెముకఅని తెలిపారు. రైతు కష్టంతోనే అందరికి అన్నం అందుతోందని, అయినప్పటికి రైతుకు తగిన న్యాయం జరగడం లేదని, రైతును మరచిపోతే రాజ్యమే ఉండదని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు రైతు కష్టాన్ని గుర్తించి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి" అని తెలిపారు. రాయచోటి ప్రాంతంలో ఖరీఫ్ సీజన్‌లో ప్రధానంగా సాగు చేసే వేరుశెనగ, వరి, పత్తి, పొద్దుతిరు గుడు పంటలకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను రైతు భరోసా కేంద్రాల ద్వారా సకాలం లో అందుబాటులో ఉంచి, రైతులకు 90 శాతం సబ్సిడీతో సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటరమణ, రైతులు ధనుంజయ నాయుడు, సంజీవ, రామచంద్ర, శంకర్ రెడ్డి, కిట్టయ్య, రాంబాబు, రమణ, పండు, సహదేవ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## చేబ్రోలులో వృద్ధ దంపతుల ఇంట్లో చోరీ: బంగారు ఆభరణాలు, నగదు అపహరణ



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండల (ప్రజా జ్యోతి)**చేబ్రోలు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక ఇంట్లో చోరీ జరిగింది. నిద్రపోతున్న వృద్ధ దంపతులను ఆసరాగా చేసుకుని గుర్తుతెలియని దొంగలు బీరువా పగులగొట్టి బంగారం, నగదుతో పరారయ్యారు.


**పోలీసులు మరియు బాధితుల కథనం ప్రకారం:**

చేబ్రోలు గ్రామం కర్రి వారి వీధికి చెందిన కర్రి సూరిబాబు (70), ఆయన భార్య మాలచ్చిమి (65) వృద్ధ దంపతులు. వీరి పిల్లలకు వివాహాలై వేర్వేరు చోట్ల స్థిరపడటంతో, ఈ వృద్ధులు ఇద్దరే ఇంట్లో ఉంటూ ఒక చిన్న కిరాణా దుకాణం నడుపుకుంటూ జీవిస్తున్నారు. ఎప్పటిలాగే ఆదివారం (జూన్ 28) రాత్రి 11 గంటలకు వ్యాపారం ముగించుకుని, ఇంటి తలుపులు దగ్గరకు వేసి గొళ్ళెం పెట్టారు. అనంతరం వారు ఇంటి వరండాలో పడుకున్నారు. సోమవారం (జూన్ 29) తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో మాలచ్చిమి నిద్రలేచి చూసేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. కంగారుగా లోపలికి వెళ్లి చూడగా, అప్పటికే దొంగలు చొరబడినట్లు గుర్తించారు. దొంగలు ఏదో బలమైన వస్తువుతో బీరువాను పగులగొట్టి, లోపల ఉన్న సామాన్లను చిందరవందరగా పడేశారు. బీరువాలో దాచిన అర కాసు బరువు గల ఒక జత శతమానాలు, ఒక కాసు బరువున్న బంగారు ముక్కతో పాటు కొంత నగదును అపహరించుకుని పోయారు.

**కేసు నమోదు, దర్యాప్తు**

బాధిత వృద్ధుడు కర్రి సూరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లప్రోలు సబ్ ఇన్‌స్పెక్టర్ నౌడ్ రామకృష్ణ కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్, పోలీసులు రంగంలోకి దిగి దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. దొంగలను పట్టుకునేందుకు గొల్లప్రోలు పోలీసులు తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు.

## సవరం నాగరాజు పదవి వివరణ శుభాకాంక్షలు




**రాయచోటి జూన్ 29 ప్రజా జ్యోతి** ఉపాధ్యాయునిగా చెక్కభజన కళాకారునిగా కలపట్ల అభిమానంతో అటు ఉపాధ్యాయులుగా తన కర్తవ్యాన్ని నిర్వహించు చెక్కభజన గురువుగా రాయలసీమలోనే మంచి కళాకారునిగా గుర్తింపు పొందిన వంటి వంటి మీ కృషి అంకితభావం సేవ ఉపాధ్యాయుడు అనేది కేవలం పాఠశాల చెప్పేవాడు కాదు జీవితాలను తీర్చిదిద్ది వివరణ అనంతరం జీవితంలో ఆరోగ్యం ఆనందంతో నిన్ను ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఎర్రమ్మ. వెంకట నవీన్. మానస. నాగవేణి. రేష్మ పాల్గొనడం జరుగుతుంది

## తల్లి తండ్రిని చంపేసిన కేసులో వ్యక్తికి జీవిత కారాగార శిక్ష.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** ముద్దాయి బూసి శ్రీనివాస రావు, తండ్రి: రామారావు, వయస్సు: 49 సంవత్సరాలు, కులం: కాపు, నివాసం: సాయి నగర్, పాతపట్నం, స్వగ్రామం: కాపు గోపాలపురం, పాతపట్నం మండలం అను అతను తన దాంపత్య జీవితానికి సంబంధించిన విషయాల్లో వృద్ధాప్యంలో ఉన్న తన తల్లి దండ్రులైన బూసి రామారావు మరియు బూసి భాగవతమ్మలు తరచూ జోక్యం చేసుకుంటూ, తన భార్య కళ్యాణికి వత్తాసు పలుకుతున్నారనే ఆగ్రహంతో, ముందస్తు పథకం ప్రకారం తేది 07/08-06-2022 అర్ధరాత్రి సుమారు 2.00 గంటల సమయంలో తన స్వగ్రామమైన కాపు గోపాలపురంలోని తన తల్లిదండ్రులు ఉంటున్న ఇంటికి వెళ్లి వారితో గొడవకు దిగి వారు ఇరువురు పైన ఇనుప కత్తి మరియు దుడ్డుకర్రతో అత్యంత క్రూరంగా దాడి చేసి తీవ్రమైన రక్తగాయాలు కలిగించాడు. ఈ దాడిలో అతని తల్లి బూసి భాగవతమ్మ అక్కడికక్కడే తీవ్ర రక్తస్రావం వల్ల మరణించగా, అతని తండ్రి బూసి రామారావు చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించబడగా, తేది 09-06-2022 ఉదయం సుమారు 07.30 గంటలకు చికిత్స పొందుతూ మరణించారు. ఈ ఘటనపై మృతుల చిన్న కోడలు అయిన బూసి బృందారాణి జగదీశ్వరరావు, నివాసం: సంపంగి నగర్, పాతపట్నం, స్వగ్రామం: కాపు గోపాలపురం, పాతపట్నం మండలం అను ఆమె పాతపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఆ ఫిర్యాదు మేరకు పాతపట్నం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.53/2022, 302 కింద కేసు నమోదు చేయబడింది. ఈ కేసును అప్పటి పాతపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వీ. వినోద్ బాబు, పాతపట్నం గారు దర్యాప్తు చేసి, అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి, ముద్దాయిని అరెస్ట్ చేసి న్యాయస్థానానికి హాజరుపరచి, అతనిపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా, ప్రాసిక్యూషన్ తరఫున గౌరవ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ దువ్వు జగన్నాయకులు సమర్థవంతంగా వాదనలు వినిపించగా, ముద్దాయిపై అభియోగాలు రుజువైనందున, 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, సోంపేట, శ్రీ కోడూరు కిశోర్ బాబు గారు తేది 29-06-2026 న తీర్పు వెలువరించారు. తీర్పులో భాగంగా, 302 ఐపిసి నేరానికి ముద్దాయి బూసి శ్రీనివాసరావుకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.1,000/- జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు 03 మాసాలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పు ఇవ్వడం జరిగింది.

## అనంతగిరి మండల నూతన ఎ. టి. డబ్ల్యూ ఓ గా కే.శాంతి .



**అనంతగిరి మండలం. జూన్ 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండల నూతన ఏ.టీ.డబ్ల్యుగా కే.శాంతి సోమవారం నాడు బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో విధులు నిర్వహిస్తూ బదిలీపై అల్లూరి జిల్లా అనంతగిరి మండలానికి ఏ.టి. డబ్ల్యూ ఓగా జిల్లా అధికారులు నియమించారు.

# గ్రామస్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేద్దాం

### జనసేన పార్టీ రాయచోటి నియోజకవర్గ నేత పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి



**రాయచోటి జూన్ 29 ప్రజా జ్యోతి** గ్రామ స్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేద్దామని జనసేన పార్టీ రాయచోటి నియోజకవర్గం నేత పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రాయచోటి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జనసేన పార్టీ రాయచోటి నియోజకవర్గ నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందులో భాగంగా రాజంపేట పార్లమెంట్ పరిధిలో జనసేన పార్టీ తరఫున శ్రీనివాసరావు విచ్చేసి అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగానే సోమవారం రాయచోటి నియోజకవర్గం పరిధిలోని జనసేన నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు పార్టీ నిర్మాణ సారథ్యం గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలోనే రాయచోటి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాల్లో జనసేన పార్టీ స్థాపించిన నాటి నుండి పని చేసిన నాయకులు కార్యకర్తలు, మధ్యలో పార్టీలో చేరి కష్టపడుతున్న వారు నియోజవర్గ స్థాయి జనసేన పార్టీ కార్యాలయంలో సంప్రదించి జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయిలలో పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ పదవులు కావాలని ఆసక్తి కలిగిన జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు నిమ్మనపల్లి పవన్ కుమార్, బుడ్డా నాగభూషణం, పద్మావతి, కొండ, వేల్పుల వీరేంద్ర, రెడ్డి ప్రసాద్ నాయుడు, సంజీవ, వెంకటేష్, బుల్లెట్ విజయ్, నరసింహులు, బాలాజీ, నాగేంద్ర తదితర, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో చిత్రాడలో జనసేన నాయకుల తాత్కాలిక చర్యలు





## రోడ్లపై నిలిచిన నీరు, చెత్త తొలగింపు

**కాకినాడ జిల్లా పిఠాపురం రూరల్ (ప్రజా జ్యోతి)** పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన నాయకులు తక్షణ చర్యలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు, స్ఫూర్తితో గ్రామంలో పారిశుద్ధ్య పనులను శరవేగంగా నిర్వహించారు.

**గ్రామస్థుల ఇబ్బందులు - నాయకుల పర్యటన**

గత కొన్ని రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా చిత్రాడ గ్రామంలో రోడ్లపై వర్షపు నీరు భారీగా నిలిచిపోయింది సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, రోడ్లపై చెత్త పేరుకుపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ చెత్తను తినేందుకు పందులు గ్రామంలోకి రావడంతో పారిశుద్ధ్య సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చి, ప్రజలు అనారోగ్యాల బారిన పడే పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని గమనించిన చిత్రాడ గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, చిత్రాడ గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు నంద్యాల జాన్, వార్డు ఇంచార్జ్‌లు, ఇతర జనసేన నాయకులు కలిసి గ్రామంలోని సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జనసేన నాయకులు తక్షణమే రంగంలోకి దిగారు. రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని మోటార్ల ద్వారా తొలగించడంతో పాటు, పేరుకుపోయిన చెత్తను పూర్తిగా శుభ్రం చేయించారు. పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడేలా తాత్కాలిక చర్యలు చేపట్టారు.

**శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాం: నాయకులు**

ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే స్పందించి ఈ తాత్కాలిక చర్యలు చేపట్టామని తెలిపారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం కల్పించే అంశాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు త్వరగా జరిగేలా తమ వంతు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి, పనులు పూర్తి చేసిన జనసేన నాయకులను స్థానిక ప్రజలు అభినందిస్తూ, గ్రామ అభివృద్ధికి ఇలాగే నిరంతరం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన కార్యకర్తలు, వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగవంశం కళ్యాణ మండపం భూమిపూజ

- రూ.2.5 కోట్ల విలువైన స్థలంలో కళ్యాణ మండపం నిర్మాణం నాగవంశ సామాజిక అభివృద్దే ధ్యేయం
- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు
- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమం
- రాష్ట్ర ప్రభుత్వం , రెండు తెలుగు రాష్ట్రాల నాగవంశ కుల పెద్దలు సహకారంతో చేపడుతున్న నిర్మాణం
- రాజధాని విజయవాడ లో రెండు కళ్యాణ మండపాలు నిర్మాణాలు చేపట్టడం గర్వకారణం
- రానున్న ఏడాది కాలంలో నిర్మాణాన్ని పూర్తి చేస్తా : చైర్మెన్ ఎరుబోతు రమణారావు






**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :**విజయవాడలో ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో నాగవంశం కళ్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజా కార్యక్రమాన్ని సోమవారం నాడు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ నాగవంశ సామాజిక వర్గ అభివృద్ధికి , సంక్షేమానికి ఎరుబోతు రమణారావు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఇటువంటి సామాజిక స్ఫూర్తి ప్రతీ ఒక్కరిలో ఉండాలని వెనుకబడిన వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందన్నారు. నాగవంశం కళ్యాణ మండపం నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అనంతరం నాగవంశం వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ, సుమారు రూ.2.5 కోట్ల విలువైన భూమిలో నాగవంశం కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాగవంశం కుల పెద్దలు,తెలంగాణ రాష్ట్రానికి చెందిన కుల పెద్దల సహకారం, ఆర్థిక సహాయంతో ఈ ప్రతిష్టాత్మక నిర్మాణాన్ని చేపడుతున్నామని చెప్పారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తన వంతు సహాయ సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చినందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాజధాని ప్రాంతమైన విజయవాడలో రెండు నాగవంశం కళ్యాణ మండపాలు నిర్మాణం జరగడం సమాజానికి ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఈ మండప నిర్మాణానికి అవసరమైన నిధులు, ఇతర మౌలిక సదుపాయాల విషయాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ,విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమా దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన సహకారం సమీకరించి రానున్న ఏడాది కాలంలో నిర్మాణాన్ని పూర్తిచేసేలా కృషి చేస్తామని చైర్మన్ రమణారావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా నాగవంశం కమిటీకి బేవర రాము (అధ్యక్షుడు), తమ్మిన గణేష్ (ప్రధాన కార్యదర్శి), కాళ్ళ సత్యం (కోశాధికారి), అలాగే కార్పొరేషన్ డైరెక్టర్లు సురాల సత్యారావు, గాడు అప్పలనాయుడు,కాళ్ళ లక్ష్మణరావు, మొకర ఆదిబాబు, మరియు కండుభుక్త రామానాయుడు,బొడ్డు అప్పలనాయుడు, కంటుభుక్త శ్రీనివాసరావు,నింగిబోతు జనార్ధన్, తెలికాపు ఉమా, ఎర్నిటి సత్యం,పోతుల రాంజీ,బుగత రమణ, బాయి వెంకట్రావ్,తెలంగాణ నాగవంశం నాయకులు బుగత శివ, జరజాపు కృష్ణారావు, కాళ్ళ సతీష్, బుగత హరి,లి కనకాల సన్యాసి నాయుడు,ఎర్నింటి సత్యం,కాళ్ల ఈశ్వరరావు,గాడు గణేష్, గాడు పైడిరాజు,ముని పోలిపల్లి,మునికృష్ణ, బుగత శ్రీరాములు,అప్పురుబోతు రాము, ఎరుబోతు శ్రావణి రామారావు, ఎరుబోతు కనకారావు, మొకర సోమి నాయుడు, కనకాలఅప్పలనాయుడు,బేవర చంద్రరావు, రాబిల్లి శ్రీను,నల్లి రామరాజు...పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాజకీయపార్టీప్రతినిధుల తో సమావేశం.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** ఈ దినం పోలింగ్ కేంద్రముల రేషనలై జేషన్ నిమిత్తం సాయంత్రం గం.4.00లకు అన్నీ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా ఎన్నికల అధికారి వారు ఆదేశించియున్నారు.పై ఆదేశాలు ప్రాప్తి ఈ దినం సాయంత్రం గం.4.00 లకు తహశీల్దారు వారి కార్యాలయం లో ఇఆర్వో ఉ సీఈవో , జెడ్పి ,శ్రీకాకుళం వారి అధ్యక్షతన సమావేశం జరుగును.ఇందులో భాగంగా ఈ దినం అనగా తే.29.06.2026దీన గం.4.00లకు సీఈవో అధ్యక్షతన సమావేశం జరిగినది.సదరు సమావేశం లో అన్నీ రాజకీయ పార్టీ ప్రతినిధులు, సీఈవో ఆర్ఐ.వెంకటరామన్న,పాతపట్నం తహశీల్ధారు,నందిగాం ప్రసాద రావు,మరియు నియోజక వర్గం తహశీల్దారులు,ఇంచార్జ్ ఎన్నికల ఉప తహశీల్ధారు బి వెంకటరమణ పాల్గు న్నారు.

## కూటమి ప్రభుత్వంలో రాజ్యాంగం ఖూనీ.




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** రాష్ట్రంలో నడుస్తోంది అంబేద్కర్ రాజ్యాంగం కాదు ..- టీడీపీ 'రెడ్ బుక్' రాజ్యాంగం .- వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులు అప్రజాస్వామికం అమరావతి రాజధాని పరిధిలోని ఉండవల్లి వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై జరిగిన దాడి పూర్తిగా అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది అత్యంత హేయమైన చర్య అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఖండించారు. రాష్ట్రంలో రోజురోజుకూ శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి, పచ్చ నేతల కక్షసాధింపు చర్యలు మితిమీరాయి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ సాగుతున్న ఈ రాక్షస పాలనకు ప్రజలే బుద్ధి చెబుతారు.వైఎస్సార్‌సీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న హత్యాయత్నాలు, భౌతిక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజాస్వామ్య దేశంలో హింసకు ఎట్టిపరిస్థితుల్లోనూ తావులేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి లోకేష్ 'రెడ్ బుక్' రాజ్యాంగం నడుస్తోంది. రోజురోజుకూ పెరిగిపోతున్న ఈ అరాచకాలు ప్రజాస్వామ్యానికే విఘాతం. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం కేవలం వైఎస్సార్‌సీపీ శ్రేణులను వేధించడమే లక్ష్యంగా కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోంది.వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకే, టీడీపీ నాయకులు తీవ్ర అసహనంతో ఇటువంటి దాడులకు తెగబడుతున్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలకు, కార్యకర్తలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, దాడులకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. భౌతిక దాడులతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలు కావడం లేదని, దానికి బదులుగా లోకేష్ తెచ్చిన 'రెడ్ బుక్' రాజ్యాంగం నడుస్తోందన్నారు. కూటమి నాయకులు తమ రాజకీయ ప్రతీకారాన్ని తీర్చుకోవడానికి, వైఎస్ఆర్సీపీ క్యాడర్‌ను భయభ్రాంతులకు గురిచేయడానికి ఈ 'రెడ్ బుక్'ను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారని ఆరోపించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో గడిచిన ఐదేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి అన్ని వర్గాలకు అందితే.. నేటి కూటమి పాలనలో కేవలం దాడులు, బెదిరింపులు, దోపిడీలు మాత్రమే కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా జగన్నాథస్వామికి జ్యేష్ఠాభిషేకం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణంలో వెలసియున్న ప్రముఖ ప్రసిద్ధ దేవాలయం శ్రీ కోదండ రామాలయంలో సుభద్ర బలరామ సహిత శ్రీ జగన్నాథస్వామికి వైభవంగా జేష్ఠాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథాచార్యులు వేద మంత్రోర్చనలతో శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని జరిపించారు. సంవత్సరంలో ఒకమారు మాత్రమే స్వామివారికి పంచామృత అభిషేకం జరుపుట ప్రత్యేకత. ఆషాఢంలో జరిగే రథయాత్ర ను పురస్కరించుకుని భక్తుల స్వహస్తాలతో జగన్నాథుడికి అభిషేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. జై జగన్నాథ అంటూ స్వామివారి నామ స్మరణతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

## ఘనంగా చిన్నారుల 'గ్రాడ్యుయేషన్ డే'



**చింతకొమ్మ దిన్నె ప్రజా జ్యోతి జూన్ 29**చింత కొమ్మ దిన్నె స్థానిక మిట్ట మీద పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ విద్యార్థులకు 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ శాంతమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులను ఉత్సాహపరుస్తూ ఈ వేడుకను కోలాహలంగా జరిపారు. ప్రాథమిక విద్యలో అడుగుపెడుతున్న చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపి, వారిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సిడిపిఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగరత్న, ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ స్వరూప, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనంతగిరి మండల సమస్యలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు దృష్టికి తీసుకెళ్లిన అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడుచిట్టం మురళి.



**అనంతగిరి మండలం. జూన్ 29. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎమ్మెల్సీకొణిదెల నాగబాబు ను మర్యాదపూర్వకంగా కలిసి అనంతగిరి మండలంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలనుజనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి వివరించారు.ఈ సందర్భంగా మండలంలో గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, భూ ఆక్రమణలు, 1/70. చట్టం అమలులో ఉన్న ఇబ్బందులు, మైనింగ్ కార్యకలాపాల వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల జీవనాధారంపై పడుతున్న ప్రభావాన్ని నాగబాబు దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా ఆదివాసుల భూములను పరిరక్షించేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని, ప్రజల హక్కులకు భంగం కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు.అదేవిధంగా అనంతగిరిమండలంలో రహదారులు, తాగునీటి సమస్యలు, విద్య, వైద్య సేవల మెరుగుదల, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై కూడా సమగ్రంగా వివరించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.చిట్టం మురళి వినతిని శ్రద్ధగా ఆలకించిన కొణిదెల నాగబాబు అనంతగిరి మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ అధిష్ఠానం.మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, భూ సమస్యల పరిష్కారం, అక్రమ మైనింగ్ నియంత్రణ వంటి అంశాలపై జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, గిరిజనుల హక్కులను కాపాడేందుకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా శాశ్వత పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అనంతగిరి మండల అభివృద్ధికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అరకు పర్యటనకు సోమవారం నాడు విచ్చేసిననాగబాబును మర్యాదపూర్వం కలిశారు.

## విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు నిర్దేశించిన విద్యా సంస్కరణల లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలి ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి ఎమ్మెల్యే ఎంజీఆర్ కేజీబీవీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి.. వారానికి ఒకసారి తప్పనిసరిగా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశం. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు సమష్టిగా కృషి చేయాలి ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో నేడు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల విద్యాశాఖ అధికారులతో శాసనసభ్యులు మామిడి గోవిందరావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాశాఖ అధికారులతో పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు కేజీబీవీ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి మండల విద్యాశాఖ అధికారి వారానికి కనీసం ఒక్కసారైనా కేజీబీవీ పాఠశాలలను సందర్శించి, నిర్వహణ, విద్యా ప్రమాణాలు, విద్యార్థినుల సంక్షేమాన్ని స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.అలాగే పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెరిగేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, తల్లి దండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై మరింత విశ్వాసం కల్పించేలా అధికారులు పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా కొత్తూరు మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యధిక సంఖ్యలో అడ్మిషన్లు నమోదు చేయడంలో విశేష కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఒమ్మంగిలో గంజాయి,డ్రగ్స్ నివారణపై ఎస్సై లక్ష్మీకాంతం అవగాహన కార్యక్రమం

--గంజాయి,మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్సై లక్ష్మీకాంతం సూచన

--గంజాయి,డ్రగ్స్ అక్రమ రవాణాపై సమాచారం అందిస్తే గోప్యతతో కఠిన చర్యలు



**కాకినాడ జిల్లా జూన్ 29 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామం ఎస్సీ పేటలో కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఉత్తర్వులతో,పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్ ఆదేశాలతో,సీఐ బిఎస్ అప్పారావు పర్యవేక్షణలో ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం సోమవారం గంజాయి వంటి మత్తు పదార్థాలు మరియు ఇతర డ్రగ్స్‌కి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ యువత గంజాయి,ఇతర డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబాలు కూడా తీవ్రంగా ప్రభావితమవుతాయని తెలిపారు.విద్యార్థులు, యువకులు మంచి అలవాట్లను అలవర్చుకుని చదువుపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.గ్రామంలో గంజాయి సహా డ్రగ్స్ వినియోగం, విక్రయాలు వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా,వినియోగంపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1972 లేదా 112 కు ఫోన్ చేసి తెలియజేయాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై లక్ష్మీకాంతం స్థానికులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు పాల్గొన్నారు.పోలీసులు డ్రగ్స్,గంజాయి వ్యతిరేక నినాదాలతో అవగాహన కల్పించారు.

## రాష్ట్ర మంత్రి కె అచ్చెన్నాయుడుకు డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు ఘన స్వాగతం



**కాకినాడ జిల్లా జూన్ 29 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ,మత్స్యశాఖ మరియు సహకార శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కాకినాడ జిల్లా పర్యటనకు విచ్చేశారు.ఈ సందర్భంగా కాకినాడలోని జీఆర్‌టీ హోటల్‌లో ఆయనకు ఘన స్వాగతం లభించింది.కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు,ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మంత్రి అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లాలోని అభివృద్ధి అంశాలు,సహకార రంగ పురోగతి తదితర విషయాలపై స్వల్పంగా చర్చ జరిగింది.అనంతరం మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

## 12 ఏళ్లలో తెలంగాణకు రూ.వేల కోట్ల నిధులు

రాంచందర్‌రావుతో కలిసి హాజరయ్యారు. తెలంగాణ అభివృద్ధికి పుష్కరకాలంగా మోదీ సర్కార్ రూ.వేల కోట్ల నిధులు ఇచ్చిందని గుర్తుచేశారు. విభజన రాజకీయాలు చేస్తున్నవారికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. తెలంగాణలోనూ కమలం జెండా ఎగరాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ సర్కార్ తమ కుటుంబ అభివృద్ధి కోసం పనిచేశారు తప్ప, ప్రజల ప్రగతిని పట్టించుకోలేదు. గద్దెనెక్కి మూడేళ్లవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిలో పయనిస్తోంది. అలవిగానీ హామీలు ఇచ్చి మరిచిపోవడం తప్పిస్తే వాటిని అమలుచేయాలన్న సోయి వారికి లేదు. కుటుంబపాలన, అవినీతిని ప్రోత్సహించే రెండు పార్టీలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయి. క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని నేతలు, శ్రేణులకు నితిన్ నబీన్ సూచించారు. మహిళలు, యువత, రైతులతో మమేకమై కేంద్రం అమలుచేస్తున్న పథకాలు, వాటి లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. కాజీపేటలో రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ పెట్టాలన్న పీవీ నరసింహారావు కలను సాకారం చేసిన ప్రధాని మోదీకి వరంగల్ ప్రజల తరఫున ధన్యవా దాలు చెబుతున్నానని నితిన్? నబీన్? తెలిపారు. ఈ ఫ్యాక్టరీతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు అపారం గా లభిస్తాయన్నారు. సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్‌గా భావించే వరంగల్ కార్పొరేషన్ పోరులో బీజేపికి పట్టం కట్టాలని కోరుతున్నట్లు చెప్పారు.

**వరంగల్ అభివృద్ధి కోసం రూ.17 వేల కోట్లు**

రాష్ట్రాన్ని బీఆర్?ఎస్, కాంగ్రెస్ దోచుకున్నాయని, అభివృద్ధి కావాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిందేనని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల్లో అవినీతి జరగకుండా మోదీ సర్కార్ చర్యలు తీసుకుందని, ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. పుష్కర కాలంలో వరంగల్ సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.17 వేల కోట్లు మంజూరు చేసిందని గణాంకాలతో సహా వివరించారు.

**జనవరి నాటికి యూనిట్ ప్రారంభం**

వచ్చే జనవరి నాటికి రైల్ మాన్‌ఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభమవుతుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎపుడొచ్చినా కాషాయ జెండా ఎగరటం ఖాయమని కేంద్రమంత్రులు ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లో గిరిజన సంఘాల నాయకులు, మేధావులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో కర్ణాటక ఓటర్లు

సెడం నియోజకవర్గం నుంచి 11 వేల మంది కొడంగల్ లో ఓటర్లుగా ఉన్నారు

కొడంగల్ లో 22 వేల డూప్లికేట్ ఓట్లు ఉంటే, 11 వేలు కర్ణాటక ఓటర్లు ఉన్నారు.

సరిగ్గా అంతే మార్జిన్ తో ఆయన గెలిచారు. అంటే సీఎంకు ఈసీ ఫేవర్ చేసిందా?

వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓటు అనే విధానం ఉండాలి

**హైదరాబాద్ :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై మాకు చాలా అనుమానాలున్నాయి. సాధారణంగా ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ ను ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి తీసుకోవాలి. కానీ 2025 జనవరి నుంచి వీళ్లు ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ తీసుకుంటున్నారు. ఏటా నిర్వహించే ఎస్ఎస్ఆర్ రిఫరెన్స్ పాయింట్ అయిన జనవరి 1 వ తేదీనే తీసుకోవాలి. కానీ అలా కాకుండా గతేడాది జనవరి 1 తేదీని ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ చేశారు. ఐతే మా భోదన్ లో పరిస్థితి ఎలా ఉందని తెలుసుకుంటే అక్కడ 7 వేలకు పైగా ఓట్లను తీసేశారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. వాళ్లు షిఫ్ట్ అయ్యారా, చనిపోయారా? డూప్లికేషన్ ఓట్ల అనేది ఈసీ చెప్పటం లేదు. జనవరి 1, 2025 నుంచి ఇప్పటి వరకు ఏడాదిన్నరలో ఒక్క భోదన్ నియోజకవర్గంలో 7 వేల ఓట్లు డిలీట్ అయ్యాయి. ఈ 7 వేల ఓట్లకు సంబంధించి స్పష్టమైన క్లారిటీ ఇవ్వాలని మేము ఈసీ ని కోరుతున్నాం. సినిమా యాక్టర్ ప్రకాష్ రాజ్ కి మూడు రాష్ట్రాల్లో ఓటు ఉందని చెబుతున్నారు. ఆ ఓట్లను తొలగించేందుకు ఏడు ఏళు ,, పడితే భోదన్ లో మాత్రం ఏడాదిన్నరలో 7 వేల ఓట్లు తొలగించారు. ఒక నియోజకవర్గంలో 2 శాతం కన్నా ఎక్కువ ఓట్లను తొలగించాల్సి వస్తే తొలిగించే ప్రతి ఓటరుకు మూడుసార్లు నోటీసులు ఇవ్వాలని ఈసీ నిబంధన ఉంది. కానీ ఆ విధంగా ఎవరికీ నోటీసు ఇవ్వలేదు. ఇస్తే ఈసీ దీని గురించి స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. మా భోదన్ లో 7 వేల ఓట్లు తొలగించటంతో మేము మిగతా నియోజకవర్గాల్లో అలాగే జరిగిందా అన్న అనుమానంతో కొడంగల్ లో చెక్ చేశాం. అక్కడ కేవలం 808 ఓట్లు మాత్రమే డిలీట్ చేశారు. భోదన్ లో ఏడు వేలు ఎలా? కొడంగల్ లో 8 వందలు మాత్రమే ఎలా? కొడంగల్ లో దాదాపు 22, 433 డూప్లికేట్ ఓట్లు కూడా ఉన్నాయి. అందులో దాదాపు వెయ్యి వరకు మేము ప్రింట్ తీశాం. 2018 లో కొడంగల్ ఉన్న ఓట్ల సంఖ్యతో పోల్చుకుంటే 2023 నాటికి దాదాపు 30 వేల ఓట్లు పెరిగాయి. పైగా కొడంగల్ కు పక్కనే ఉన్న కర్ణాటకలోని సెడం అనే నియోజకవర్గం నుంచి 11 వేల మంది ఓటర్లు కొడంగల్ లో ఉన్నారు. సెడంలోనూ కొడంగల్ లోనూ 11 వేల మంది ఓటర్లు ఎలా ఉంటారని ప్రశ్నించారు.




కొడంగల్ లో ఉన్న డూప్లికేషన్, అదే విధంగా సెడం కు సంబంధించిన 11 వేల ఓట్లు కలిపితే 33 వేల ఓట్లు అవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో దాదాపు 33 వేల ఓట్ల మెజార్టీతోనే గెలిచారు. అంటే డూప్లికేట్, అక్రమంగా రిజస్టర్ చేసుకున్న ఓట్లతో గెలుపు, ఓటములు నిర్ణయించబడుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే ఎన్నికల సంఘం ముఖ్యమంత్రికి ఏమైనా ఫేవర్ చేసిందా అనే అనుమానం వస్తోంది. రాష్ట్రంలోని రెండు నియోజకవర్గాల్లోనే ఇలా ఉంటే మిగతా నియోజకవర్గాల్లో పరిస్థితి ఏంటీ?కర్ణాటక నుంచి తెలంగాణకు డబ్బులు మాత్రమే కాదు. ఓట్లు కూడా ట్రాన్స్ ఫర్ అయ్యాయా? కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మన దేశంలో వేరే దేశంలో వాళ్లకు ఓట్లు ఉండవద్దని అంటున్నారు. దానికి మేము అంగీకరిస్తాం. కానీ ఒక రాష్ట్రంలో ఓటు ఉన్న వాళ్లకు మరొక రాష్ట్రంలో ఉండవచ్చా? మీరు ఒక రాష్ట్రంలో వేరే దేశ పౌరుడి ఓటు తొలగిస్తే వాళ్లు మరొక రాష్ట్రానికి వచ్చి నమోదు చేసుకోరా? అసలు ఇంటర్ స్టేట్ లో ఓట్ల డూప్లికేషన్ ను ఏరివేసేందుకు ఈసీ దగ్గర మెకనిజమే లేదు. అలాంటప్పుడు 14 వందల కోట్లు పెట్టి ఎస్ఐఆర్ చేయటం వల్ల ప్రయోజనం ఏంటీ? ఈ ఎస్ఐఆర్ ద్వారా దేశంలో డూప్లికేషన్ ఓట్లు ఉండకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ నిర్వహించే పరిస్థితి రావాలి. వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓటు అనే పరిస్థితి ఉండాలి. కచ్చితంగా ఇంటర్ స్టేట్ మైగ్రేషన్, డూప్లికేషన్ అంశంపై దృష్టి పెట్టాలి. అదే విధంగా దేశంలో ఉండే సంచార జాతుల వాళ్లకు ఏ విధంగా ఓటు ఇస్తారో చెప్పాలి? క ఇంట్లో ఉండే వాళ్లందరికీ ఒకే బూత్ లో ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఎస్ఐఆర్ ద్వారా ఇంటర్ స్టేట్ డూప్లికేషన్ ఓట్లను కూడా కట్ చేయాలి. లేదంటే ఎస్ఐఆర్ కు అర్థం ఉండదు. ఎస్ఐఆర్ అనేది పర్మినెంట్ సొల్యూషన్ గా ఉండాలని మేము కోరుతున్నాం. మాలాంటి కొత్త పార్టీకి ఇది చాలా ఇంపార్టెంట్. కచ్చితంగా ఫెయిర్ గా ఎన్నికల జాబితా సిద్ధం చేయాలని ఈసీని కోరుతున్నాం. మేము లేవనెత్తిన ప్రశ్నలన్నింటికీ ఈసీ సమాధానం చెప్పాలని

# మన వరంగల్ వసీ మహేష్ దీక్షిత్ కొత్త ఐబీ చీఫ్

**వరంగల్ :** దేశ రక్షణ, అంతర్గత భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన నిఘా విభాగం ఇంటెలిజెన్స్ బ్యూరో సరికొత్త బాస్‌ను కేంద్రం నియమించింది. భారత ప్రభుత్వ అత్యున్నత నియామకాల కమిటీ దేశ రక్షణ రంగంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పోస్టుకు తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి డాక్టర్ మహేష్ దీక్షిత్‌ను నియమించింది. దేశవ్యాప్తంగా ఉన్న అంతర్గత భద్రతా సవాళు ,, సరిహద్దు ఉగ్రవాదం, సైబర్ దాడుల ముప్పు పెరిగిపోతున్న వేళ.. ప్రధాని నరేంద్ర మోదీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ టీమ్ ఈ వ్యూహాత్మక ఎంపిక చేసింది. ఈ నియామకంతో తెలుగు రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణ ఐపీఎస్ కేడర్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కినట్లయింది. క్షేత్రస్థాయిలో నిఘా ఆపరేషన్లు అత్యంత విజయవంతంగా నిర్వహించిన ట్రాక్ రికార్డ్ మహేష్ దీక్షిత్‌కు ఉంది. గతంలో దేశంలోనే అత్యంత సున్నితమైన ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్‌లో ఆయన చేసిన కౌంటర్-ఇంటెలిజెన్స్ ఆపరేషన్స్ కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రశంసలు అందుకున్నాయి. షాడో ఆఫీసర్‌గా, టెక్-సావీ నిఘా నిపుణుడిగా పేరు తెచ్చుకున్న ఒక తెలుగు కేడర్ అధికారి.. దేశ రక్షణ వ్యవస్థకు గుండెకాయ లాంటి ఐబీకి చీఫ్ అయ్యారు. నూతన ఐబీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న డాక్టర్ మహేష్ దీక్షిత్ 1993 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేడర్‌లో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన.. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ కేడర్ కిందకు వచ్చారు. పోలీస్ సర్వీస్‌లో జాయిన్ అయిన మొదటి రోజు నుంచే టఫ్ ఆఫీసర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. క్షేత్రస్థాయిలో లా అండ్ ఆర్డర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, తెరవెనుక జరిగే నేరాలను, దేశద్రోహ వ్యూహాలను ముందే పసిగట్టే ఇంటెలిజెన్స్ బ్రెయిన్ ఆయన సొంతం. కేంద్ర ప్రభుత్వ డెప్యుటేషన్‌పై ఇంటెలిజెన్స్ బ్యూరోలో అడుగుపెట్టిన తర్వాత మహేష్ దీక్షిత్ కెరీర్ గ్రాఫ్ వేగంగా పెరిగింది. ఐబీలో జాయింట్

డైరెక్టర్‌గా, అదనపు డైరెక్టర్‌గా అత్యంత కీలకమైన విభాగాలను ఆయన పర్యవేక్షించారు. 2024 సెప్టెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఆయనను ఇన్-సిటు ప్రాతిపదికన స్పెషల్ డైరెక్టర్ గా పదోన్నతి కల్పించింది. నిఘా రంగంలో దశాబ్దాల అనుభవం, క్లిష్టమైన కేసులను ఛేదించడంలో ఆయన చూపిన చొరవను గుర్తించి, ప్రస్తుత ఐబీ డైరెక్టర్ పదవీకాలం ముగిసిన తరుణంలో కేంద్రం ఆయనకు దేశ నిఘా పగ్గాలను అప్పగించింది. మహేష్ దీక్షిత్ కెరీర్‌లో జమ్మూ కశ్మీర్‌లో చేసిన సేవలే కీలకంగా మారాయి. కశ్మీర్ లోయలో




ఉగ్రవాదం, సరిహద్దు దాటి వచ్చే చొరబాట్లు, లోకల్ స్లీపర్ సెల్స్ నెట్‌వర్క్ ఉధృతంగా ఉన్న సమయంలో ఆయన అక్కడ ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. టెర్రర్ ఫండింగ్ మూలాలను దెబ్బతీయడం, సరిహద్దు అవతలి నుంచి వచ్చే కోడెడ్ మెసేజ్‌లను డీకోడ్ చేయడం ద్వారా ఎన్నో భారీ ఉగ్రదాడులను ముందే భగ్నం చేయడంలో ఆయనది కీలక పాత్ర. ఆయన కాశ్మీర్‌లో ఉన్నప్పుడు సృష్టించిన హ్యూమన్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ నేటికీ నిఘా వర్గాలలో ఒక కేస్ స్టడీగా చెబుతుంటారు. లోకల్ ఇన్ ఫార్మర్ల ద్వారా సమాచారాన్ని సేకరించడంలో, టెక్నాలజీ ఆధారిత సర్వైలెన్స్‌ను సమన్వయం చేయడంలో మాస్టర్‌మైండ్‌గా నిలిచారు. కాశ్మీర్ ఆపరేషన్లలో చూపిన ఈ అసాధారణ ప్రతిభే ఆయనను ఢిల్లీలోని నార్త్ బ్లాక్ పెద్దలకు అత్యంత నమ్మకస్తుడైన ఆఫీసర్‌గా మార్చింది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అంతర్గత నిఘా గ్రిడ్‌ను బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారు. భారతదేశంలో ఇంటెలిజెన్స్ బ్యూరో అనేది దేశ అంతర్గత భద్రతను కాపాడే అత్యున్నత రహస్య నిఘా సంస్థ. విదేశీ నిఘా కోసం రా పనిచేస్తుంటే, దేశ సరిహద్దుల లోపల జరిగే విద్రోహ చర్యలు, తీవ్రవాదం,

నక్సలిజం, అంతర్గత కల్లోలాలను అణచివేయడానికి ఐబీ శ్రమిస్తుంది. అటువంటి సంస్థకు డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం అంటే ముళ్ల కిరీటాన్ని ధరించడమే. ప్రస్తుత డిజిటల్ యుగంలో నూతన ఐబీ చీఫ్ మహేష్ దీక్షిత్ ముందు చాంతాడంత సవాళ్లు ఉన్నాయి. సైబర్ వార్‌ఫేర్, డిజిటల్ దాడులు, ప్రభుత్వ డేటా హ్యాకింగ్ ప్రయత్నాలు, డీప్‌ఫేక్, సోషల్ మీడియా ప్రొపగాండాకు బ్రేక్ వేయడం. దేశంలోని ప్రధాన నగరాల్లోని స్లీపర్ సెల్స్ కదలికలపై డేగకన్ను వేసి ఉంచడం ఇవన్నీ నియంత్రించడం ఆయన ముందు ఉన్న సవాళ్లు. రాబోయే రోజుల్లో దేశీయంగా, అంతర్జాతీయంగా ఎదురయ్యే సరికొత్త భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి ఒక డైనమిక్, యాక్షన్-ఓరియెంటెడ్ ఆఫీసర్ అవసరమని భావించే మహేష్ దీక్షిత్‌ను ఎంపిక చేశారు. ప్రస్తుతం పొరుగు దేశాలలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతల వల్ల దేశంలో అంతర్గత శాంతిభద్రతలు అత్యంత ముఖ్యం. ఏ చిన్న ఇంటెలిజెన్స్ వైఫల్యం జరిగినా అది దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తుంది. అందుకే, దేశంలోని ప్రతి అంగుళంపై అవగాహన ఉన్న, ముఖ్యంగా కాశ్మీర్ వంటి కఠిన ప్రాంతాల్లో ఉగ్రవాద నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పాతరేసిన అనుభవం ఉన్న దీక్షిత్ అయితేనే ఈ పదవికి నూటికి నూరుపాళ్లు న్యాయం చేయగలరని కేంద్రం గట్టిగా విశ్వసించింది.

## విద్యార్థిగా మారి.. పాఠాలు వింటున్న కలెక్టర్

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**దుమాల ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ**

**రాజన్న సిరిసిల్ల** నిత్యం విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు బోధన చేస్తున్న తీరును వారితో కలిసి కూర్చుని పరిశీలిస్తూ.. పాఠ్యాంశం విన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎకనామిక్స్ పాఠ్యాంశం ఉపాధ్యాయుడు బోధిస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చున్నారు. పాఠ్యాంశం బోధనను స్వయంగా పరిశీలించారు.పూర్తి అయిన తర్వాత దానిపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా.. ముందుగా మెనూ పరిశీలించి.. సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి. చదువులో రాణించి.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. లైబ్రరీ లో పుస్తకాలతోపాటు దిన పత్రికలు చదవాలని తెలిపారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. పరిశీలనలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ కు ఎంపికైన బ్రిలియంట్ పాఠశాల విద్యార్థిని

**చాగలమర్రి :** చాగలమర్రి మండల పరిధిలోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల నుంచి ఒంగోలు ఐఐఐటీ లో ప్రవేశానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని కరస్పాండెంట్ ఓ.ా. అన్సర్ భాష గారు తెలిపారు. పాఠశాల విద్యార్థిని అయిన ఐ . ఆనంద కుమారి పదవ తరగతి ఫలితాలలో 591 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలో ఉన్నత స్థాయి ర్యాంకు సాధించడమే కాకుండా ఐఐఐటీ ఫలితాలలో ఒంగోలు లో సీటు సాధించిన సందర్భంగా విద్యార్థినిని అభినందించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను, వారి కృషి మరియు పట్టుదల, మార్గదర్శకత్వం వల్ల ఈ విజయం సాధ్యమైందని భవిష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందిస్తూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం పాఠశాలలో చదువుతున్న ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థిని ఈ అద్భుత విజయం పై తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు

## అదుపు తప్పి బోల్తా పడ్డ సెలైన్ లోడ్ ఐచర్

**తుగ్గలి :** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామం విద్యుత్ ఉపకేంద్రం మలుపు వద్ద చెన్నైకు సెలైన్ బాటిల్ లోడ్ తో వెళ్తున్న ఎంహెచ్ 04 ఎల్ఈ 3783 ఐచర్ వాహనం సోమవారం రోజున అదుపుతప్పి బోల్తా పడింది.ఐచర్ వాహనం బోల్తా పడడంతో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయని,ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు తెలియజేశారు.ఐచర్ బోల్తా పడడంతో లారీలో గల సెలైన్ బాటిల్స్ చల్లాచెదురుగా పడిపోయాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరగడానికి గల కారణాలను తెలుసుకొని విచారణ చేపట్టారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజావాణికి 172 దరఖాస్తుల రాక**

**రాజన్న సిరిసిల్ల :** ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 172 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. × డివిజన్ స్థాయి ప్రజావాణిలో...సిరిసిల్ల, వేములవాడలో ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సిరిసిల్ల ప్రజావాణికి మొత్తం 12 దరఖాస్తులు రాగా, అధికారులు స్వీకరించి . సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ప్రజావాణికి మొత్తం 09 దరఖాస్తులు రాగా, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి.. సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జెడ్పీ సీఈఓ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభలో అందరూ పాల్గోనాలి ఉపముఖ్యమంత్రి భట్టి

**మధిర :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మంగళవారం మధిర నియోజకవర్గంలో నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. , రైతన్నలకు పెట్టుబడి సాయం అందించే కార్యక్రమంలో ఎలాంటి జాప్యం జరగకూడదన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కేబినెట్ మంత్రులందరం కలిసి ఒక కీలక నిర్ణయం తీసుకున్నాము. రేపు సాయంత్రం 4:00 గంటలకు హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో రైతు భరోసా పంపిణీ సదస్సును లాంఛనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరూ తమ తమ గ్రామాల్లోని రైతు వేదికల ద్వారా ఈ సమావేశంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరుతున్నాను. ధిర నియోజకవర్గంలో జరగాల్సిన 'రైతు ఆశీర్వాద సభ'కు సంబంధించిన కొత్త తేదీని వాతావరణ పరిస్థితులు అనుకూలించిన వెంటనే త్వరలో ప్రకటిస్తాము. దుగా రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి, అనంతరం లక్షలాది మంది రైతుల సమక్షంలో మరింత ఘనంగా రైతు ఆశీర్వాద సభను నిర్వహిస్తాం. రైతన్నలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఈ మార్పులు చేశాము. అందరూ సహకరించాలని కోరుతున్నానని అన్?నారు..

## కాజీపేటలో భారీగా గంజాయి పట్టివేత:

**ఇద్దరు నిందితుల అరెస్ట్ ఆటో సీజ్**

**హనుమకొండ :** హనుమకొండ జిల్లా కాజీపేట పరిధిలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితుల నుంచి సుమారు రూ.70,000 విలువైన గంజాయిని, రవాణాకు ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఘటన వివరాలు:? కాజీపేట ఉమెన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎస్. మౌనిక కాజీపేట ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కడిపికొండ బ్రిడ్జి కింద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ప్లాస్టిక్ కవర్‌తో కనిపించారు. పోలీసులను చూడగానే వారు పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నారు.నిందితుల వివరాలు:?విచారణలో నిందితులను ఈ కింది విధంగా గుర్తించారు.?బొల్ల ప్రవీణ్ కుమార్ కడిపికొండ, హనుమకొండ నివాసి వృత్తి డైరీ ఫామ్,మొహమ్మద్ అఫ్జల్ పాషా కాజీపేట నివాసి వృత్తి ఆటో డ్రైవర్,?ఈ కేసులో మరో నిందితుడైన ఎండి సల్మాన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.మహారాష్ట్ర నుంచి సరఫరా?పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితులు గతంలో స్టైట్ జాన్ స్కూల్‌లో చదువుకున్నప్పటి నుండి గంజాయికి బానిసలయ్యారని తేలింది. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో, మహారాష్ట్రలో తక్కువ ధరకు రూ.10,000 గంజాయిని కొనుగోలు చేసి, ఇక్కడ కాజీపేట ప్రాంతంలో రూ. 70,000కు విక్రయించేందుకు ప్లాన్ చేశారు. ఈ క్రమంలోనే ఆటో నెంబర్ టా03-జఆ-4914 లో తరలిస్తుండగా పోలీసులకు చిక్కారు.స్వాధీనం చేసుకున్న సొత్తు:?గంజాయి1 కేజీ 400 గ్రాములు విలువ సుమారు రూ. 70,000,?వాహనం బజాజ్ ఆటో టా03-జఆ-4914,?రెండు సెల్ ఫోన్లు రెడ్‌మి13 ప్రో మరియు ఒప్పో o96,చట్టపరమైన చర్యలు?కాజీపేట తహసిల్దార్ సమక్షంలో గంజాయిని తూకం వేసి, నిబంధనల ప్రకారం సీజ్ చేశారు.

## బిజినెస్

### నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలే కారణం..!




దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. పశ్చిమాసియా లో మళ్లీ తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. దీనికితోడు ఆటో, ఐటీ, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ స్టాక్స్ లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు భారీగా నష్టపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 372.10 పాయింట్లు నష్టపోయి 76,728.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 109.75 పాయింట్లు క్షీణించి 23,946.25 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా నెలకొన్న ఆందోళనలతో ట్రేడర్లు రిస్క్ తీసుకోవడానికి వెనుకాడారు. దాంతో దాదాపు అన్ని రంగాల్లోనూ అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ షేర్లు ప్రధాన నష్టాల్లో ఉన్నాయి. సాంకేతిక నిపుణుల విశ్లేషణ ప్రకారం.. నిఫ్టీకి 24,000 కీలక నిరోధంగా మారింది. దీనిని దాటితే 24,100-24,200 స్థాయిల్లో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇక దిగువన 23,900 తక్షణ మద్దతుగా, 23,800 బలమైన మద్దతుగా పనిచేస్తుందని వారు తెలిపారు. ఇవాళ ట్రేడింగ్‌లో ఫార్మా, మెటల్, హెల్త్‌కేర్ రంగాలు రాణించగా.. ఆటో, కెమికల్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలు అత్యధికంగా నష్టపోయాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ మిడ్‌క్యాప్ సూచీ 0.37 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.62 శాతం మేర నష్టపోయాయి. రాబోయే రోజుల్లో పశ్చిమాసియా పరిణామాలు, ఇతర అంతర్జాతీయ సంకేతాలు మార్కెట్ గమనాన్ని నిర్దేశిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఆ 3 బ్యాంకులు విలీనం కాబోతున్నాయా? నిజమెంత?




ఇంటర్నెట్ డెస్క్: దేశంలోని మూడు ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనమంటూ జరుగుతున్న ప్రచారాన్ని కేంద్రం ఖండించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ , కెనరా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విలీనానికి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతున్న ఓ ఫొటో నకిలీదని తేల్చి చెప్పింది. ఈ ప్రచారం అవాస్తవమని, ఎవరూ నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తూ పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టింది. బ్యాంకులకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని ఆర్‌బీఐ వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చని తెలిపింది. ఏదైనా అనుమానాస్పద సమాచారాన్ని గుర్తిస్తే తమ వాట్సప్ నంబర్ 8799711259, ఈ-మెయిల్ factcheck@pib.gov.inకు పంపవచ్చని ప్రజలను కోరింది.

# జూలై ఒకటో తేదీ నుంచి మారనున్న కొన్ని రూల్స్..!

కొత్త నెల ప్రారంభం కానుందంటే ఆర్థికంగా కొన్ని కీలక మార్పులు జరిగే అవకాశం ఉంటుంది. డబ్బు, బ్యాంకింగ్ (దీుఅనెఅఅస్త్ర), పన్నులు (ఖుఇవం), క్రెడిట్ కార్డుల (జతీవఎఱ ఖుతీఎం) కు సంబంధించి ఏదో అప్‌డేట్ ఉంటూ ఉంటుంది. ఈ క్రమంలో జూలై 1 నుంచి ఆధార్ (ూూంష్ట్రఖుతీ) నుంచి పాస్‌పోర్ట్ (ఖుంంజూశీతీ), ఐటీఆర్ (×ు=) నుంచి క్రెడిట్ కార్డుల వరకు పలు కొత్త మార్పులు అమల్లోకి రానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నులు జూలై 31 లోపు దాఖలు చేయాలి. ఐటీఆర్-1, ఐటీఆర్-2 దాఖలుచేసే వారికి ఈ గడువు వర్తిస్తుంది. ఆలస్యమైతే జరిమానా పడే అవకాశం ఉంది. కొన్ని పన్ను ప్రయోజనాలు కూడా కోల్పోయే అవకాశం ఉండవచ్చు. కాబట్టి చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే రిటర్నులు దాఖలు చేయడం మంచిది.

**ఆధార్‌లో ఈ-మెయిల్ అప్‌డేట్**

ఆధార్ వినియోగదారులకు శుభవార్త. ఆధార్‌లో నమోదైన ఈ-మెయిల్ చిరునామాను మార్చుకోవడానికి ఇకపై రూ.75




చెల్లించాల్సిన అవసరం లేదు. ఆధార్ మొబైల్ యాప్ ద్వారా ఈ సేవను ఉచితంగా పొందవచ్చు. ఈ సదుపాయం 2026 డిసెంబర్ 31 వరకు అందుబాటులో ఉంటుంది.

**ఎస్‌బీఐ క్రెడిట్ కార్డుల్లో కొత్త రూల్స్**

ఫోన్‌పే ఎస్‌బీఐ క్రెడిట్ కార్డుల రివార్డు పాయింట్ల విధానంలో మార్పులు వస్తున్నాయి. కొన్ని లావాదేవీలపై ఇకపై రివార్డు పాయింట్లు ఇవ్వరు. అలాగే ఖర్చులు నిర్దేశిత పరిమితి దాటితేనే పాయింట్లు లభిస్తాయి. ఈ మార్పులు ఎంపిక చేసిన కార్డులకు మాత్రమే వర్తిస్తాయి.

**హెచ్‌డీఎఫ్‌సీ కొత్త షరతు**

హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డు వినియోగదారులకు ఎయిర్‌పోర్ట్ లాంజ్ సదుపాయంపై కొత్త నిబంధన అమల్లోకి వస్తుంది. ఒక త్రైమాసికంలో మూడు ఉచిత లాంజ్ సందర్శనలు పొందాలంటే.. అంతకుముందు త్రైమాసికంలో కనీసం రూ.60 వేలు ఖర్చు చేసి ఉండాలి.

**పాస్‌పోర్ట్ సేవలు ఖరీదు**

జూలై 1 నుంచి పాస్‌పోర్ట్ ఫీజులు పెరగనున్నాయి. సాధారణ, తత్కాల్ పాస్‌పోర్ట్‌లకు కొత్త రుసుములు అమల్లోకి వస్తాయి. దేశీయంగా, విదేశాల్లో దరఖాస్తు చేసుకునే వారందరికీ ఈ మార్పులు వర్తిస్తాయి.

**బ్యాంకుల మిస్‌సెల్లింగ్‌కు చెక్**

బ్యాంకులు అవసరం లేని బీమా, పెట్టుబడి ఉత్పత్తులను బలవంతంగా విక్రయించకుండా ఆర్‌బీఐ కొత్త నిబంధనలు తీసుకొస్తోంది. జూలై 1 నుంచే ఈ మార్గదర్శకాలు అమల్లోకి రానున్నాయి. కస్టమర్ల ప్రయోజనాలను కాపాడడమే దీని ఉద్దేశం.

# జులైలో బ్యాంక్ హాలిడేస్: 12 రోజులు సెలవు!

జూలై 2026 సమీపిస్తున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా బ్యాంక్ ఖాతాదారులు తమ పనులను ముందుగానే ప్లాన్ చేసుకుంటున్నారు. ఈ నెలకు సంబంధించిన సెలవుల జాబితాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) విడుదల చేసింది. ఇందులో ప్రాంతీయ పండుగలు, జాతీయ స్థాయి ఆచారాలు, అలాగే ప్రతి వారం వచ్చే వారాంతపు సెలవులు కూడా ఉన్నాయి.

జూలై 6న మిజోరాంలో ఎంహెచ్‌ఐపీ డే సందర్భంగా బ్యాంకులకు సెలవు

జూలై 9న మేఘాలయలో బెహ్ డెయిన్‌ఖ్లామ్ పండుగ కారణంగా బ్యాంకులు పనిచేయవు

జూలై 16న ఒడిశా, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాల్లో రథయాత్ర, హరేలా వంటి పండుగల కారణంగా బ్యాంక్ సేవలు రద్దు

జూలై 17న మేఘాలయలో యూ తిరోత్ సింగ్ వర్ధంతి

జూలై 18న సిక్కింలో ద్రుక్పా త్షే-జి బౌద్ధ పండుగ

జూలై 22న త్రిపురలో ఖార్చి పూజ సందర్భంగా బ్యాంకులకు సెలవు

ఇవి కాకుండా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేయబడతాయి. 2026 జూలైలో ఆదివారాలు జూలై 5, 12, 19, 26 తేదీలకు వస్తాయి. అలాగే రెండో శనివారం జూలై 11, నాలుగో శనివారం జూలై 25న కూడా బ్యాంక్




కార్యకలాపాలు ఉండవు. మొత్తం మీద బ్యాంకులకు 12 రోజులు సెలవులన్నమాట. ఈ సెలవుల కారణంగా బ్యాంక్ బ్రాంచ్ సేవలు అందుబాటులో ఉండకపోయినా, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు మాత్రం కొనసాగుతాయి. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, డెబిట్ మరియు క్రెడిట్ కార్డులు, అలాగే ఏటీఎం సేవలు సాధారణంగా పనిచేస్తాయని రిజర్వ్ బ్యాంక్ సూచించింది.

# స్టోక్స్ వీడ్కోలు టెస్టులో ఇంగ్లండ్ ఓటమి.. సిరీస్ న్యూజిలాండ్ కైవసం..!

స్వదేశంలో బజ్‌బాల్ ఆటతో రెచ్చిపోయే ఇంగ్లండ్‌ను న్యూజిలాండ్ చిత్తుగా ఓడించింది. ఓవల్ టెస్టులో విజయంతో సిరీస్ సమం చేసిన కివీస్ నాటింగ్‌హమ్ టెస్టులో 160 పరుగులతో గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఛేదనలో తడబడిన ఆతిథ్య జట్టు.. ఫౌల్క్స్(3-52) ధాటికి కుప్పకూలింది. జేమీ స్మిత్(60)అర్ధ శతకంతో పోరాడినా గట్టెక్కించలేకపోయాడు. ఫలితంగా టెస్టు సిరీస్‌లో వెనకబడిన న్యూజిలాండ్..2-1తో విజేతగా నిలవడం ఇదే మొదటిసారి. ఇక మ్యాచ్ మధ్యలోనే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన బెన్ స్టోక్స్‌ను ఈ పరాజయం మరింత బాధించనుంది. సిరీస్ విజేతను నిర్ణయించే నాటింగ్‌హమ్ టెస్టులో తొలి రోజే ఆధిపత్యం చెలాయించిన న్యూజిలాండ్‌ను ఇంగ్లండ్‌ను మట్టకరిపించింది. రెండో ఇన్నింగ్స్‌ను 288-9 వద్ద డిక్లేర్ చేసిన కివీస్.. ఐదోరోజు ప్రత్యర్థిని పడగొట్టింది. జకారీ ఫౌల్క్స్(3-52) విజృంభణతో టాపార్డర్ విఫలమవ్వగా.. జేమీ స్మిత్(60), గస్ అట్కిన్సన్(19)లు ప్రతిఘటించారు. లంచ్‌కు వెళ్లిన ఇంగ్లండ్.. కాసేపటికే మూడు వికెట్లు కోల్పోయింది. దాంతో, చివరి మ్యాచ్ ఆడుతున్న కెప్టెన్ బెన్ స్టోక్స్‌కు విజయంతో వీడ్కోలు పలకాలనుకున్న ఆతిథ్య జట్టు ఆశలు ఆవిరయ్యాయి.

**డకెట్ శతకంతో..**

తొలి ఇన్నింగ్స్‌లో ధీటుగా బదులిచ్చింది ఇంగ్లండ్. ఓపెనర్ బెన్ డకెట్(113) శతకంతో భారీ స్కోర్‌కు బాటలు వేశాడు.




మరో ఎండ్‌లో కుర్రాడు జాకబ్ బెథెల్(74) అర్ధ శతకంతో భయపెట్టాడు. కానీ, న్యూజిలాండ్ పేసర్లు మూడో రోజు ఆరంభంలోనే రెచ్చిపోయారు. నాథన్ స్మిత్(4-91), జకారీ ఫౌల్క్స్(3-35), విలియం ఓ రూర్కీ(3-53)లు వికెట్ల వేటతో స్టోక్స్ సేనను పడగొట్టారు.

బెన్ డకెట్(113), జాకబ్ బెథెల్(74)

విలియం ఓ రూర్కీ(3-53) ధాటికి తొలి సెషన్‌లోనే నాలుగు వికెట్లు కోల్పోయిన ఆతిథ్య జట్టు.. తొలి ఇన్నింగ్స్‌లో 354కే ఆలౌటైంది. కివీస్‌కు 84 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. తొలుత టామ్ లాథమ్(151), డెవాన్ కాన్వే(157)ల శతకాలో న్యూజిలాండ్ 438 పరుగులు చేసింది.

### 2028 ఒలింపిక్స్.. అర్హత సాధించిన భారత మహిళల క్రికెట్ జట్టు

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026లో గ్రూప్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించి బాధలో ఉన్న భారత మహిళల క్రికెట్ జట్టుకు గుడ్‌న్యూస్. 2028 ఒలింపిక్స్‌కు హర్మన్‌ప్రీత్ సేన అర్హత సాధించింది. ఈ మేరకు ఐసీసీ, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ధ్రువీకరించాయి. ప్రస్తుతం జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచ కప్‌లో టీమ్‌ఇండియా సెమీ ఫైనల్స్‌కు చేరుకోలేకపోయింది. అయితే, ఈ టోర్నీలో ఆసియా తరపున భారత్ అత్యుత్తమ ప్రదర్శన చేసింది. దీంతో భారత జట్టు ఒలింపిక్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా కూడా క్వాలిఫై అయ్యాయి. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 ఒలింపిక్ గేమ్స్ జరగనున్నాయి. 1900లో ఒక్కసారి మాత్రమే ఒలింపిక్స్‌లో భాగమైన క్రికెట్.. 2028లో పునరాగమనం చేయబోతున్న సంగతి తెలిసిందే. లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ పోటీలను ఆరు జట్లతో నిర్వహించనున్నారు.




## స్పోర్ట్స్

### హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జైత్రయాత్ర.. వరుసగా నాలుగో విజయం



**హైదరాబాద్:** టీజీ20 లీగ్ 2026లో హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. సోమవారం అన్విత ఖమ్మం ఏసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 56 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఈ-ఛాంపియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 211పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో ఖమ్మం 155/9 పరుగులకు పరిమితమైంది. హిమతేజ (64; 44 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) ఒక్కడే పోరాడాడు. మిగతా బ్యాటర్లు చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. వాఫి కచ్చి (21), సహేంద్ర మల్లు (16), విద్యానంద రెడ్డి (16) పరుగులు చేశారు. హైదరాబాద్ బౌలర్ శ్రీనికేత్ (3/28) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అజయ్‌దేవ్ గౌడ్ 2, గడుగు గణేశ్ 2, షణ్ముఖ అశ్విన్, అన్విత్ రెడ్డి ఒక వికెట్ తీశారు. ఖమ్మంకు నాలుగు మ్యాచ్‌ల్లో ఇది రెండో ఓటమి. తొలుత హైదరాబాద్ బ్యాటర్లలో ఓపెనర్, కెప్టెన్ అభిరథ్ రెడ్డి (59; 26 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లు), ఆఖర్లో గడుగు గణేశ్ (44; 21 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులు మెరిపించారు. సాయివికాస్ (22), అన్విత్‌రెడ్డి (32), షణ్ముఖ అశ్విన్ (19), ప్రణవ్ వర్మ (18) రాణించారు. అభిరథ్ రెడ్డి ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. విద్యానంద రెడ్డి, సాకేత్ బౌలింగ్‌లో ఒక్కో సిక్స్ బాదిన హైదరాబాద్ కెప్టెన్.. మహేశ్ విప్పర్ల వేసిన నాలుగో ఓవర్‌లో వరుసగా 4, 4, 6, 6 బాదేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. విద్యానంద వేసిన ఐదో ఓవర్‌లో వరుసగా 6, 4, 4, 4తో విరుచుకుపడి 18 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. దీంతో ఐదు ఓవర్లకే ఈ-ఛాంపియన్స్ 67/0తో నిలిచింది. అభిరథ్‌ను వేద్ రెడ్డి పెవిలియన్‌కు పంపి ఖమ్మంకు బ్రేక్ ఇచ్చాడు. తర్వాత వచ్చిన బ్యాటర్లు తలో చేయి వేసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. చివర్లో గణేశ్ దూకుడుగా ఆడటంతో స్కోరు 200 దాటింది. ఖమ్మం బౌలర్లలో సాకేత్, వేద్ రెడ్డి, సహేంద్ర తలో 2, జీఎస్‌కే రెడ్డి ఒక వికెట్ పడగొట్టారు.



# సూర్యతో హోంబలే ఫిలింస్ భారీ ప్రాజెక్ట్.. 'జై భీమ్' కాంబో రిపీట్.. ఫ్యాన్స్‌కు బిగ్ సర్‌ప్రైజ్!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్ వచ్చింది. 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన హోంబలే ఫిలింస్ తమ తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించింది. సూర్య హీరోగా, 'జై భీమ్' దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వంలో ఈ భారీ చిత్రం రూపొందనుండటం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గత కొన్ని రోజులుగా సూర్య–జ్ఞానవేల్ కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందనే వార్తలు వినిపించినప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌ను హోంబలే ఫిలింస్ నిర్మించనుండటం మాత్రం అభిమానులకు ఊహించని సర్‌ప్రైజ్‌గా మారింది. భారీ నిర్మాణ విలువలకు పేరుగాంచిన ఈ సంస్థతో సూర్య తొలిసారి చేతులు కలపడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ సందర్భంగా హోంబలే ఫిలింస్ విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫ్రేమ్ బై ఫ్రేమ్, సినిమా బై సినిమా, పోరాటం బై పోరాటం తనకంటూ ఓ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న నటుడు. నిజాయితీతో కూడిన పాత్రలు, జీవితాలను ప్రతిబింబించే కథలు, ధైర్యం మరియు నమ్మకంతో సాగిన మూడు దశాబ్దాల అద్భుత ప్రయాణం. ఈ తరం అత్యంత సాహసోపేతమైన నటుడు ఇప్పుడు తన కెరీర్‌లోనే అతిపెద్ద వేదికపైకి అడుగుపెడుతున్నారు" అంటూ సూర్య సినీ ప్రయాణాన్ని సంస్థ కొనియాడింది.ఇక ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు టెక్నికల్ టీమ్ కూడా భారీగానే సిద్ధమైంది. విజయ్ కిరగందూర్, చలువే గౌడ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సూర్య సరసన కాయదు లోహర్ హీరోయిన్‌గా నటించనున్నారు. సంగీత దర్శకుడిగా సాయి అభ్యంకర్ పనిచేస్తుండగా, ఎస్.ఆర్. కతీర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించనున్నారు. ఎడిటింగ్ బాధ్యతలను ఫిలోమిన్ రాజ్ చేపట్టనున్నారు. సామాజిక అంశాలను బలంగా చెప్పే దర్శకుడిగా గుర్తింపు పొందిన టి.జె. జ్ఞానవేల్, నటనకు కొత్త నిర్వచనం చెప్పే సూర్య, భారీ నిర్మాణ విలువలకు పేరుగాంచిన హోంబలే ఫిలింస్ కలయికలో వస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, కథాంశం, షూటింగ్ షెడ్యూల్ తదితర వివరాలను మేకర్స్ త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం సూర్య కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లలో ఇది ఒకటిగా మారింది.




# వైజాగ్ వేదికగా 'లెనిన్' ట్రైలర్ విడుదల .. భారీ ఈవెంట్‌కు రంగం సిద్ధం

అక్కినేని అఖిల్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మాస్ కంబ్యాక్ మూవీ 'లెనిన్' ఇప్పుడు ప్రమోషన్స్‌లో వేగం పెంచింది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొనగా, తాజాగా ట్రైలర్ లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతోంది. చిత్ర బృందం 'లెనిన్' థియేట్రికల్ ట్రైలర్‌ను జూన్ 30న విశాఖపట్నంలో గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించింది. సాయంత్రం 4 గంటలకు నగరంలోని ప్రముఖ శరత్ థియేటర్‌లో ఈ ఈవెంట్ జరగనుంది. ట్రైలర్ లాంచ్ కోసం ఇప్పటికే భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అఖిల్ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోస్టర్‌లో అఖిల్ పూర్తిస్థాయి రస్టిక్ లుక్‌లో సైకిల్ తొక్కుతూ కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. డస్ట్‌తో నిండిన గ్రామీణ వాతావరణంలో ఊరమాస్ అవతార్‌లో దర్శనమిచ్చిన అఖిల్, తన కెరీర్‌లో ఇప్పటివరకు కనిపించని కొత్త గెటప్‌లో కనిపిస్తున్నారు. 'ఏజెంట్' తర్వాత అఖిల్ నుంచి వస్తున్న ఈ సినిమా ఆయన కెరీర్‌కు కీలకంగా మారనుంది. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్, ఈసారి పూర్తిస్థాయి మాస్ యాక్షన్ కథను ఎంచుకోవడం విశేషం. గ్రామీణ నేపథ్యం, ఎమోషన్స్, యాక్షన్ అంశాలతో రూపొందుతున్న ఈ చిత్రం అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రంలో అఖిల్ సరసన యువ నటి భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. వీరిద్దరి కెమిస్ట్రీ కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై మంచి అంచనాలు నెలకొన్నాయి. జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'లెనిన్' చిత్రం అఖిల్ కెరీర్‌లో అత్యంత కీలకమైన సినిమాగా భావిస్తున్నారు. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# 'చంద్రప్పన్' సినిమా ట్రైలర్ లాంచ్



డా.పి.యష్మన్, సోనాలీ హీరో హీరోయిన్లుగా చేసిన సినిమా 'చంద్రప్పన్'. యష్మన్ హీరోగా నటించడంతో పాటు స్టోరీ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్, లిరిక్స్, డైరెక్షన్ చేస్తున్నారు. జూలై 24న ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. దర్శకుడు వి. సముద్ర, నిర్మాత కేవల్ దామోదర ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హీరో, డైరెక్టర్ యష్మన్ మాట్లాడుతూ..మేం చాలా జాగ్రత్తగా మంచి కంటెంట్‌తో ప్రేక్షకుల అభిరుచికి తగినట్లు మూవీ చేశాం. చాలా మంచి కాస్టింగ్ ఉంది. వాళ్లంతా డైరెక్టర్‌గా నేను ఎలా చెబితే అలా ఫెర్ఫార్మెన్ ఇచ్చారు. మా మూవీ అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాం. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. జూలై 24న రిలీజ్ అవుతున్న మా సినిమాను కూడా ఇలాగే సపోర్ట్ చేయండి అని అన్నారు.




# 'ఈ నగరానికి ఏమైంది' మళ్లీ వస్తోంది.. సీక్వెల్‌కి రిలీజ్ డేట్ ఫిక్స్

యువ దర్శకుడు తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన కల్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఈ నగరానికి ఏమైంది' తెలుగు ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సంగతి తెలిసిందే. 2018లో విడుదలైన ఈ సినిమా మొదట థియేటర్లలో సాధారణ విజయాన్ని అందుకున్నప్పటికీ, తర్వాత ఓటీటీ మరియు టెలివిజన్ వేదికల ద్వారా విపరీతమైన క్రేజ్ సంపాదించింది. ముఖ్యంగా యువతలో ఈ సినిమాకు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది.ఇప్పుడు ఆ కల్ట్ క్లాసిక్‌కు సీక్వెల్‌గా 'ఈ నగరానికి ఏమైంది రిపీట్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సోమవారం చిత్ర బృందం అధికారికంగా సినిమా విడుదల తేదీని ప్రకటిస్తూ ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నవంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.మొదటి భాగంలో నలుగురు స్నేహితుల మధ్య జరిగే సరదా ప్రయాణం, వారి జీవితాల్లోని ఎమోషన్స్, ఫన్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు సీక్వెల్‌లో కూడా అదే ఫ్రెండ్‌షిప్ బాండింగ్‌ను మరింత కొత్త కోణంలో చూపించబోతున్నట్లు సమాచారం.ఈసారి కథ ఎలాంటి నేపథ్యంతో సాగనుంది? పాత పాత్రలు మళ్లీ కనిపిస్తాయా? కొత్త పాత్రలు ఎవరెవరు? అనే అంశాలపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మొదటి భాగంలో నటించిన విశ్వక్ సేన్, సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను తమ అద్భుత నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా వారి కామెడీ టైమింగ్, స్నేహితుల మధ్య సంభాషణలు ఇప్పటికీ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటాయి.సీక్వెల్‌లో కూడా ఈ ప్రధాన నటీనటులు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. తాజాగా విడుదలైన వీడియోలో నలుగురు హీరోలు విశ్వక్ సేన్, సాయినాథ్ మాగంటి, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను ఓ కార్ లో ముస్తఫా.. సాంగ్ పెట్టుకొని వెళ్తున్నట్టు కనిపించింది. ఈ సారి గోవా నుంచి థాయిలాండ్ కి వెళ్లే ట్రిప్ తో కథ ఉంటుందని అర్థమవుతుంది. "గ్యాంగ్ ఈజ్ బ్యాక్" అనే భావనను కలిగించేలా రూపొందించిన ఈ వీడియో ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచింది.

# అయ్యప్ప భక్తులకు పునకాలు తెప్పించే పాట




గత కొన్నాళ్లుగా వరస సినిమాలు చేస్తున్నప్పటికీ సక్సెస్ అందుకోలేకపోతున్న హీరో రవితేజ.. ప్రస్తుతం 'ఇరుముడి' అనే మూవీ చేస్తున్నాడు. అయ్యప్ప స్వామి బ్యాక్‌డ్రాప్‌లో తండ్రి–కూతురు సెంటిమెంటే దీని స్టోరీ. ఆగస్టు 21న థియేటర్లలో రిలీజ్ కానుందని కొన్నిరోజులు క్రితమే ప్రకటించారు. ఇప్పుడు 'ఇరుముడి కట్టు' అంటూ సాగే తొలి పాటని విడుదల చేసి ప్రమోషన్స్ మొదలుపెట్టారు. 'ఇరుముడి కట్టు' పాట గురించి అయ్యప్ప భక్తులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే సదరు గీతం నుంచి లిరిక్స్ తీసుకున్నప్పటికీ ట్యూన్ మాత్రం చాలావరకు మార్చేశారు. 'స్వామియే అయ్యప్పో.. అయ్యప్పో స్వామియే' అనే లిరిక్స్, ట్యూన్ మాత్రం అలానే ఉంచేశారు. అయినా సరే ఈ గీతం వినడానికి బాగుంది. ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ కాగా శివ నిర్వాణ దర్శకుడు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతమందిస్తున్నారు

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,